# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దినపత్రిక

RNI - TELTEL/2023/87644


**నీలగిరి నిత్యపద్యం**

ఆటవలది
సంతసంబునందు సపరివారముతోడ
సందడిగనునుండు సత్యమిదియు
అరమరికలు రాగ యరులవోలెను మారి
అంతరములు పెరుగు నవనినందు
మీ
విజయప్రసాద్ నలుమాసు
తెలుగు బోధకులు,కవి


**విలేకరులు కావలెను**

నీలగిరి ఎక్స్‌ప్రెస్ దినపత్రిక మరియు చైతన్యగళం ఛానెల్ లో పనిచేయుటకు మండల విలేఖర్లు, నియోజకవర్గ,జిల్లా ఇంచార్జీలు, క్రైమ్ రిపోర్టర్లు కావలెను.

**పూర్తి వివరాలకు**

తెలంగాణ - 9705770909,
ఆంధ్రప్రదేశ్ -9491163914
లను సంప్రదించగలరు.



సంచిక 61 | సంపుటి : 3 | తెలంగాణ | ఆంధ్రప్రదేశ్ | శనివారం | ఆగస్టు 29, 2026 | పేజీలు-8 | వెల: రూ. 5.00


## ముఖ్యమంత్రికి రాఖీలు కట్టిన
# మహిళా మంత్రులు

**వివాదాల తరవాత తొలిసారి సిఎం ఇంటికి కొండా సురేఖ**

**సిఎంకు ఆడబిడ్డల ఆశీర్వాదాలు ఉండాలని వ్యాఖ్య**

**సిఎంకు రాఖీలు కట్టిన బ్రహ్మకుమారీలు, మహిళా కానిస్టేబుల్స్**







**హైదరాబాద్,ఆగస్టు28 :** రక్షా బంధన్ సందర్భంగా అపూర్వ సన్నివేశం ఆవిష్కృతం అయ్యింది.మంత్రులు కొండా సురేఖ, సీతక్కలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లి రేవంత్‌కు రాఖీ కట్టారు. సిఎం కుటుంబ సభ్యులు సమక్షంలో వీరిద్దరు రాఖీలు కట్టి స్వీట్లు తినిపించారు. పరకాల వివాదం తర్వాత కొండా సురేఖ.. సీఎం నివాసానికి వెళ్లడం ఇదే తొలిసారి. సీఎంతో భేటీ అనంతరం కొండా సురేఖ మీడియాతో మాట్లాడకుండానే అక్కడి నుంచి వెళ్లి పోయారు. సీఎం రేవంత్‌రెడ్డికి బంగారు రాఖీ కట్టిన తర్వాత.. ఆమె నివాసంలో కొండా సురేఖ మీడియాతో మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డికి మూడోసారి రాఖీ కట్టా. నేను అందరికీ సోదరినే. పండుగ వాతావరణంలో ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయను. ముఖ్యమంత్రికి మహిళల అండ ఎప్పుడూ ఉంటుంది. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే శక్తి ఆయనకు ఇవ్వాలని దేవుడిని కోరుకున్నా. ఆడబిడ్డల ఆశీర్వాదాలు సీఎంకు ఎప్పుడూ ఉండాలని కోరుకున్నానని తెలిపారు. ఇటీవల.. ములుగు, పరకాలలో జరిగిన కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అయితే

మిగతా2లో...

# అర్హులందరికీ ఇళ్లు కేటాయిస్తాం

**- లక్కీడ్రా కార్యక్రమంలో మంత్రి పొంగులేటి**



**హైదరాబాద్,ఆగస్టు28 :** క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్లలో ఫ్లాట్లను లాటరీ ద్వారా లబ్ధిదారులకు కేటాయిస్తున్నారు. మొదటి దఫాలో 7,350 ఇందిరమ్మ ఇళ్లను అర్హు లకు అందించనున్న ప్రభుత్వం కుత్బుల్లా పూర్, కంటోన్మెంట్, రాజేంద్రనగర్, నాంపల్లి నియోజకవర్గాల్లో లక్కీ డ్రా నిర్వహించింది. శుక్రవారం నాంపల్లి నియోజకవర్గంలోని

మిగతా2లో...

# గవర్నర్‌ను పరామర్శించిన భట్టి

**- ఆరోగ్యంపై ఆరా తీసిన సిఎస్ సంజయ్ జాజు**



**హైదరాబాద్,28 :** తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను లోక్ భవన్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పరామర్శించారు. గుండె సంబ ంధిత సమస్యతో అనారోగ్యానికి గురై ఆస్ప త్రిలో చికిత్స పొందిన

మిగతా2లో...

## 2047 నాటికి 50 శాతం
# పచ్చదనమే లక్ష్యం

**- ఏపీ గ్రీన్ కార్యనిర్వాహక కమిటీ ఛైర్మన్‌గా నాగబాబు బాధ్యతల స్వీకరణ**

- పర్యావరణ పరిరక్షణలో ప్రజలనూ భాగస్వాములను చేస్తాం
- మొక్కలు నాటడమే కాదు.. వాటి మనుగడకూ ప్రత్యేక దృష్టి
- అన్ని శాఖలనీ సమన్వయం చేసుకొని లక్ష్యాలను సాధిస్తాం



**మంగళగిరి,ఆగస్టు28 :** ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ గా నాగబాబు బాధ్యతలు స్వీకరణ అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న అటవీ, వృక్ష సంపదను విస్తరించి 2047 నాటికి మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యంగా బాధ్యతలు నిర్వర్తిస్తానని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రజలందరూ భాగస్వామ్యమయ్యే మహోద్యమంగా తీర్చిదిద్దే దుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. "ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించడం ఎంతో గౌరవంగా, బాధ్యతగా భావిస్తున్నాను. తనపై నమ్మకం

మిగతా2లో...

# పొంచి ఉన్న మరో వరద ముప్పు

**- నేపాల్‌లో 547కు చేరిన మృతులు**



2లో



# సెప్టెంబర్ 2 నుంచి బీఆర్ఎస్ పోరుబాట

**వారం రోజుల పాటు కాంగ్రెస్ మోసంపై ప్రచారం**

**పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు**

**హైదరాబాద్,ఆగస్టు28 :** కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల అసమర్థ పాలనపై సెప్టెంబర్ 2నుంచి వారం రోజుల పాటు బీఆర్ఎస్ చేపట్టిన పోరుబాటను విజయ వంతం చేయాలని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ నుంచి పార్టీ సీనియర్ నేతలు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, రాష్ట్ర కార్యవర్గ సభ్య లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సెప్టెంబర్ 2న ఆరు గ్యారెంటీల వైఫల్యంపై నియోజకవర్గ

మిగతా2లో...

## బంగారం మైనింగ్‌లో హట్టి- సింగరేణి
# జతకట్టాలి

- భవిష్యత్తు ప్రాజెక్టుల్లో కలిసి పనిచేయాలి
- సింగరేణి అధికారులకు భట్టి విక్రమార్క దిశా నిర్ధేశం
- హట్టి, యుటీ బంగారు గనులలో భట్టి విస్తృత పర్యటన




**హైదరాబాద్,ఆగస్టు28 :** బంగారం మైనింగ్‌లో విశేష అనుభవమున్న కర్ణాటక ప్రభుత్వ సంస్థ హట్టి గోల్డ్ మైన్స్‌తో సింగరేణి కలిసి పనిచేసేలా జాయింట్ వెంచర్ అవకాశాలను పరిశీలిం చాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. రెండు ప్రభుత్వ రంగ సంస్థల సాంకేతిక సామర్థ్యం, అనుభవాన్ని సమన్వయం చేస్తే దేశీయ బంగారం ఉత్పత్తిలో మెరుగైన ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు. కర్ణాటక గోల్డ్ మైన్స్ ప్రాంతంలో రెండో రోజు పర్యటనలో భాగంగా శుక్రవారం రాయచూర్ జిల్లాలోని హట్టి, యూటి బంగారు గనులను ఉప ముఖ్యమంత్రి సందర్శించారు. బంగారు ఖనిజం తవ్వకం నుంచి శుద్ధ బంగారం తయారీ వరకు చేపడుతున్న పక్రియలను క్షుణ్ణంగా పరిశీలించారు.

మిగతా2లో...

## పెనం మీది నుంచి పొయ్యిలో
# పడ్డట్లు అయ్యింది

**కాంగ్రెస్‌ను నమ్మి ఓటేసినందుకు ప్రజల్లో బాధ**

**రేషన్ కార్డులపై మోడీ ఫోటో ఎందుకు వేయరు**

**సిఎస్ సంజయ్ జాజుతో పలు అంశాలపై చర్చించిన ఈటెల**



**హైదరాబాద్,ఆగస్టు28 :** తెలంగాణ ప్రజల పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డట్లుగా తయారయ్యిందని మల్కాజ్‌గిరి బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కెసిఆర్‌ను కాదని ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అంతకు మించి అన్నట్లుగా అవినీతి పాలన సాగుతోందని మండిపడ్డారు. తెలంగాణలో కేసీఆర్ పాలనలాగానే.. రేవంత్ రెడ్డి పాలన కూడా తయారయ్యింని ఈటల రాజేందర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి పాలనతో పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డామని రాష్ట్ర ప్రజలు భావిస్తున్నారని

మిగతా2లో...

## పోలీసింగ్‌లో వృత్తి నైపుణ్య
# ప్రమాణాలు తప్పనిసరి

**నేరం వెనుక కారణాలు, నేరస్థుల విధానంపై ఆరా తీయాలి**

**నేర నయింత్రణలో సాంకేతకితకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలి**

**తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశం**

**హైదరాబాద్,28 :** నేరాల దర్యాప్తు, పోలీసింగ్‌లో వృత్తి నైపుణ్య ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సంబంధిత అధికారులను తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశిం చారు. నేరాల సమీక్షను కేవలం గణాం కాలకే పరిమితం చేయకుండా.. ప్రతి నేరం వెనుక కారణాలు, నేరస్థుల విధా నం, దర్యాప్తు తీరు, ఆయా కేసుల పరిష్కారాన్ని సమగ్రంగా విశ్లేషించాలని సూచించారు. అన్ని యూనిట్ల పోలీసు ఉన్నతాధికారులతో శుక్రవారం డీజీపీ కార్యాలయంలో అర్ధవార్షిక నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. అన్ని యూనిట్ల పోలీసు అధికారులకు పలు కీలక అంశాలపై డీజీపీ దిశా నిర్దేశం చేశారు. సాంకేతికతను నేర నియంత్ర ణకు సాధనంగా వినియోగించాలని డీజీపీ సూచించారు. సైబర్, ఆర్థిక నేరాలు తగ్గాయని

మిగతా2లో...



RNI - TELTEL/2023/87644
నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక




## 2047 నాటికి 50 శాతం పచ్చదనమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఉంచి ఈ కీలక బాధ్యతలను అప్పగించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు. ఏపీ గ్రీన్ సొసైటీ నిర్దేశించుకున్న లక్ష్యాలను సమర్థవంతంగా సాధించేందుకు పూర్తి చిత్తశుద్ధితో కృషి చేస్తాను. రాష్ట్రంలో పచ్చదనం పెంపు, అటవీ విస్తీర్ణం అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాల సాధనకు ఏపీ గ్రీన్ ద్వారా కృషి చేస్తాను. పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యం ప్రస్తుతం రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం 22.96 శాతంగా ఉంది. రాబోయే 2047 నాటికి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో అటవీ, వృక్ష సంపదను కలిపి పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే మా ప్రధాన లక్ష్యం. ఇది కేవలం గణాంకాల కోసం పెట్టుకున్న లక్ష్యం కాదు. భావి తరాలకు స్వచ్ఛమైన గాలి, ఆరోగ్యకరమైన పర్యావరణం, మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. వాతావరణ మార్పులు ప్రపంచానికి సవాలుగా మారుతున్న ఈ సమయంలో పర్యావరణ పరిరక్షణ అనేది మనందరి బాధ్యత. అందుకే ఏపీ-గ్రీన్ కార్యక్రమాన్ని కేవలం అడవులకే పరిమితం చేయకుండా, రాష్ట్రంలోని ప్రతి అనుకూలమైన ప్రాంతంలో పచ్చదనాన్ని పెంచేలా కార్యాచరణ చేపడుతున్నాము. వ్యవసాయ భూములు, గ్రామాలు, పట్టణ ప్రాంతాలు, ప్రధాన రహదారుల ఇరువైపులా, కాలువ గట్లు, ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల ప్రాంగణాలు, పరిశ్రమల పరిసరాలు, అనుకూలమైన బంజరు భూములు ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తాం. పెద్ద ఎత్తున మొక్కల పెంపకం, తోటల అభివృద్ధిని ప్రోత్సహిస్తాం. ఈ బృహత్తర లక్ష్యం విజయం కావాలంటే ఒక్క శాఖతో సాధ్యమయ్యేది కాదు. వ్యవసాయం, ఉద్యానవనం, పంచాయతీరాజ్, విద్య, పరిశ్రమలు, రెవెన్యూ, జలవనరులు, రవాణా, అటవీ శాఖలతోపాటు అన్ని సంబంధిత ప్రభుత్వ విభాగాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతాం. ఏపీ గ్రీన్ కార్యక్రమాన్ని కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా మాత్రమే ఉండకూడదు. రైతులు, స్వచ్ఛంద సంస్థలు, కార్పొరేట్ సామాజిక బాధ్యత సంస్థలు, విద్యార్థులు, యువత, పారిశ్రామికవేత్తలు, ప్రతి పౌరుడిని ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలనుకుంటున్నాం. ఏపీ-గ్రీన్‌ను ఒక ప్రభుత్వ పథకంగా కాకుండా, ప్రజలందరూ భాగస్వామ్యమయ్యే గొప్ప ప్రజా ఉద్యమంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. మొక్కలు నాటడం మాత్రమే మా లక్ష్యం కాదు. నాటిన మొక్కలను బతికించడం, వాటిని సంరక్షించడం, అవి ఆరోగ్యంగా ఎదిగేలా చూడటమే అసలైన బాధ్యత. నాటిన ప్రతి మొక్క మనుగడపై ప్రత్యేక దృష్టి సారిస్తాం. వాటి సంరక్షణ, నిర్వహణ కోసం ప్రత్యేక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేస్తాం" అన్నారు.

## బంగారం మైనింగ్‌లో హట్టి- సింగరేణి జతకట్టాలి

(మొదటి పేజీ తరువాయి)

హట్టి గోల్డ్ మైన్స్‌కు బంగారం అన్వేషణ, తవ్వకం, ప్రాసెసింగ్, శుద్ధిలో అపార అనుభవం ఉందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. బొగ్గు, ఇతర ఖనిజాల అన్వేషణ, తవ్వకాల్లో సింగరేణికి ఉన్న సాంకేతిక నైపుణ్యాన్ని హట్టి అనుభవంతో జోడించాలని సూచించారు. బంగారం అన్వేషణ, తవ్వకం, వెలికితీత, శుద్ధి, ఆధునిక సాంకేతికత వినియోగం, నిపుణుల సేవలు, మానవ వనరుల శిక్షణ తదితర అంశాల్లో రెండు సంస్థలు సంయుక్తంగా పనిచేసేందుకు కార్యాచరణ రూపొందించాలని సింగరేణి అధికారులను ఆదేశించారు. దేశ ఆర్థిక భద్రతలో బంగారం కీలక పాత్ర పోషిస్తుందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. దేశంలో అందుబాటులో ఉన్న బంగారు ఖనిజ వనరులను శాస్త్రీయంగా అన్వేషించి వెలికితీయడంలో సింగరేణి వంటి ప్రభుత్వ రంగ సంస్థలు ముందుండాలన్నారు. బంగారం దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి దేశీయ ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. హట్టి-సింగరేణి భాగస్వామ్య ంతో బంగారం ఉత్పత్తి పెంపు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, స్థానిక ఉపాధి కల్పనతోపాటు దేశ ఆర్థికాభివృద్ధికి మేలు జరుగుతుందని తెలిపారు. హట్టి గోల్డ్ మైన్స్‌లోని ప్రొడక్షన్ యూనిట్, ఖనిజ శుద్ధి కేంద్రం, ఎలక్ట్రో విన్నింగ్ కేంద్రాలను ఉప ముఖ్యమంత్రి పరిశీలించారు. గని నుంచి వెలికితీసిన ఖనిజాన్ని వివిధ దశల్లో ప్రాసెస్ చేసి శుద్ధ బంగారంగా మార్చే విధానాన్ని అధికారులు వివరించారు. హట్టి ప్రాజెక్టు ద్వారా రోజుకు సగటున రెండు నుంచి నాలుగు కిలోల బంగారం ఉత్పత్తి అవుతోందని అధికారులు తెలిపారు. యూటి ఓపెన్ కాస్ట్ గోల్డ్ మైన్' వ్యూ పాయింట్ వద్ద నిలబడి బంగారం ముడి మట్టిని వెలికి తీసిన ప్రక్రియను, సేకరించిన ప్రదేశాలను ఆయన ప్రత్యక్షంగా తిలకించారు. ఈ సందర్భంగా ఓపెన్ కాస్ట్ గనిలో ఎంత లోతు నుంచి బంగారం తయారీకి కావలసిన ముడి సరుకును తీశారనే వివరాలను అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బంగారం ఖనిజ గనికి సంబంధించిన సమగ్ర మ్యాప్‌లను లోతుగా పరిశీలించారు. బంగారు ఖనిజ అన్వేషణకు ఏ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తారని అధికారులను అడిగారు. అక్కడి అధికారులు డిప్యూటీ సీఎంతో మొక్కను నాటించారు. అనంతరం యుటీ భూగర్భ గనిలో జరుగుతున్న బంగారు ఖనిజ తవ్వకాలను పరిశీలిం చారు.

భూగర్భ గనిలో ఖనిజం తవ్వకం, రవాణా, యంత్రాల వినియోగం, కార్మికుల భద్రత తదితర అంశాలను ఉప ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, జనరల్ మేనేజర్ పంకజ్ కులశ్రేష్ఠ, రాయచూరు జిల్లా పరిషత్ సభ్యులు అమ్జద్, హట్టి గోల్డ్ మైన్స్ ఉన్నతాధికారులు అరుణవ ఘోష్, సఫీయుల్లా ఖాన్, విధాత్రి ఉపుండ, యెమ్మూరప్ప గౌడ, రిటైర్డ్ కల్నల్ దస్తగిరిసాహెబ్

## పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డట్లు అయ్యింది

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. శుక్రవారం తెలంగాణ సెక్రటేరియట్‌లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతో ఎంపీ ఈటల రాజేందర్ భేటీ అయ్యారు. అనంతరం సెక్రటేరియట్ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ.. కేంద్రం ఐదు కిలోల సన్న బియ్యం ప్రజలకు ఇస్తున్నా.. ప్రధాని మోదీ ఫోటో వేయడం లేదని మండిపడ్డారు. ఎవరి జాగీరని మీ ఫొటోలు వేసుకుంటున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంలోని నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బియ్యం ఇచ్చేది కేంద్రమైతే మీ బొమ్మలెందుకని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ.. యూఎస్, యూరప్ వెళ్లి.. భారత్‌లో మత కల్లోలాలు జరుగుతున్నాయని అంటారని విమర్శించారు. లుంబిని పార్క్, గోకుల్ చాట్ వద్ద ఎవరి హయాంలో బాంబులు పేలాయని కాంగ్రెస్ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. సీఎం రేవంత్.. దేశ రాజధాని ఢిల్లీకి వచ్చి మీ ఆశీర్వాదంతోపాటు మీ మద్దతు కావాలంటారని వ్యంగ్యంగా అంటారని తెలిపారు. ఇక్కడికి వచ్చి అదే సీఎం రేవంత్.. ప్రధాని మోదీపై విమర్శలు గుప్పిస్తారని పేర్కొన్నారు. మోదీ దేశానికి ప్రధాని కాబట్టే రాష్ట్రానికి ఇన్ని రహదారులు, రైల్వే అభివృద్ధికి నిధులు వచ్చాయని ఎంపీ ఈటల వివరించారు. రాష్ట్రాల అభివృద్ధిలోనే దేశాల అభివృద్ధి ఉందని మోదీ అంటారని గుర్తు చేశారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేంద్ర ప్రభుత్వం మాకెంటి ఇచ్చేదని అన్నారన్నారు. అలాగే ప్రధాని మోదీ ఏ ముఖం పెట్టుకుని వస్తున్నారని కేసీఆర్ ప్రశ్నించిన విషయాన్ని గుర్తు చేశారు. అసలు దేశ ప్రధాని మోదీని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కేర్ చేయలేదన్నారు. అలా చేయడం రాష్ట్రాలకు మంచిది కాదని.. అరిష్టమని ఆయన తెలిపారు. తెలంగాణలో ఇందిరమ్మ కమిటీలు వేసి పార్టీ నాయకులకు కేటాయించుకుంటున్నారని మల్కాజ్‌గిరి ఎంపీ విమర్శించారు. మీ తాత జాగీరు కాదు అలా చేయడానికి అంటూ కాంగ్రెస్ నేతలపై నిప్పులు చెరిగారు. ఇందిరమ్మ ఇళ్లపై కేంద్రానికి ఎలాంటి వివక్షత లేదన్నారు. మూడు సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వం అడిగిన దాని కంటే రూ.100 కోట్లు అధికంగా కేంద్రం ఇచ్చిందన్నారు. మెట్రో ఫేజ్ -1, ఫేజ్ -2 కు కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. హైదరాబాద్ చుట్ట పక్కల గ్రామాలను కూడా కలిపారని చెప్పారు. కానీ వాటిని పట్టించుకోవట్లేదని విమర్శించారని ఓవర్ బ్రిడ్జ్ (ఆర్ఓబీ), రైలు అండర్ బ్రిడ్జ్ (ఆర్‌యూబీ) సదుపాయం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వీటి నిర్మాణం చేయాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌ను కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. కేంద్రం సహకరిస్తుందని.. కానీ రూపాయి ఇవ్వక పోయినా రాష్ట్ర ప్రభుత్వం సహకారం కావాలని కేంద్ర మంత్రి వివరించారని ఎంపీ ఈటల ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ అంశంపై తెలంగాణ సీఎస్‌ను కలిసి మాట్లాడానని రేవంత్ తెలిపారు. హైదరాబాద్‌లో అర్బన్, రూరల్ హౌసింగ్ స్కీం పనులు వేగంగా చేయాలని సీఎస్‌ను కోరినట్లు ఎంపీ ఈటల వివరించారు. రైల్వే పెద్ద టెండర్లలో పాల్గొని నగదు తీసుకుంటున్నారని.. కానీ చిన్న చిన్న టెండరల్లో పాల్గొనట్లేదంటూ ఆయన అసహనం వ్యక్తం చేశారు. దీని వల్ల అభివృద్ధి కావడం లేదన్నారు. మేడ్చల్, మల్కాజ్‌గిరి రైల్వే స్టేషన్లకు అమృత్ పథకంలో భాగంగా రూ.22 కోట్లు కేంద్రం ఇస్తుందని అన్నారు. అన్ని రైల్వేస్టేషన్లు ఫేస్ లిఫ్టింగ్ చేయడానికి కేంద్ర మంత్రి హామీ ఇచ్చారని చెప్పారు. మేడ్చల్, సికింద్రాబాద్ పరిధిలో గేట్ల వద్ద ఆర్‌వోబీ, ఆర్‌యూబీ నిర్మాణం జరుగుతోందని అన్నారు.

## పోలీసింగ్‌లో వృత్తి నైపుణ్య ప్రమాణాలు తప్పనిసరి

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. మాదకద్రవ్యాలు, వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక దృష్టిసారించామని వెల్లడించారు. ఆయా యూనిట్ల వారీగా నెలవారీ సమీక్షలు తప్పనిసరని స్పష్టం చేశారు. బేసిక్ పోలీసింగ్ విధానాన్ని అమలు చేయాలని సూచించారు. వృత్తిపరమైన ప్రమాణాలు పాటించాలని మార్గనిర్దేశర చేశారు. ఇటీవల సీసీటీఎన్ఎస్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించడంతో గతంలో 70 నుంచి 80 శాతంగా ఉన్న.. సీసీటీఎన్ఎస్ డేటా అప్‌డేట్.. అధికారులు, సిబ్బంది సమష్టి కృషితో 96 శాతానికి చేరడం అభినందనీ యమని డీజీపీ పేర్కొన్నారు. ప్రతి నెల నిర్వహించే క్రైమ్ రివ్యూ సమావేశాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. క్షేత్రస్థాయిలో పోలీసులు పాటించాల్సిన ప్రాథమిక విధానాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రొఫెషనల్ స్టాండర్డ్స్‌ను పాటించడాన్ని అధికారులు పోటీగా తీసుకోవాలని సూచించారు. అన్ని జోన్ల డీఐజీలు, మల్టీజోన్ ఐజీలు ఇకపై ఇన్‌స్పెక్షన్ నోట్స్‌ను పరిశీలి ంచాలని డీజీపీ సీవీ ఆనంద్ ఆదేశించారు. ఆయా జిల్లాల పర్యటనలు, పోలీస్‌స్టేషన్ల తనిఖీల సమయంలో గుర్తించే అంశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని నిర్దేశిరచారు. నేరాల ధోరణిని ముందుగానే గుర్తించి, అవసరమైన చోట ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. డీజీపీ సీవీ ఆనంద్ అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశానికి డీజీ (లా అండ్ ఆర్డర్) మహేశ్ భగవత్, సీఐడీ డైరెక్టర్ శిఖా గోయెల్, ఉమెన్ సేఫ్టీ, సీఐడీ డైరెక్టర్ చారు సిన్హా, ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా హాజరయ్యారు. అలాగే, రాష్ట్రంలోని అన్ని పోలీసు కమిషనర్లు, జిల్లా ఎస్పీలు, ఇతర ఉన్నతాధికారులు, పోలీసు సిబ్బంది ఈ సమావేశంలో పాల్గొన్నారు. అన్ని జోన్ల డీఐజీలు, మల్టీజోన్ ఐజీలు ఇకపై ఇన్‌స్పెక్షన్ నోట్స్‌ను పరిశీలించాలని ఆదేశించారు. రాష్ట్రంలో 7.15శాతం నేరాలు పెరిగాయని డీజీపీ వెల్లడించారు. మాదకద్రవ్యాల కేసుల్లో 46.10శాతం వృద్ధి సాధించిందని అన్నారు. సైబర్, ఆర్థిక నేరాల్లో తగ్గాయని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో మొత్తం నేరాల సంఖ్య మూడేళ్లలో 7.15 శాతం పెరిగాయని వివరించారు. 2023-24లో 2,65,377 కేసులు నమోదుకాగా.. 2025-26లో 2,84,363కు చేరాయని చెప్పారు. లక్ష జనాభాకు నేరాల రేటు 481.58 నుంచి 491.59కి పెరిగిందని తెలిపారు. మాదకద్రవ్యాల కేసులు 2023-24లో 2,026 ఉండగా.. 2025-26లో 2,960కు చేరాయని ప్రస్తావించారు. మూడేళ్లలో 46.10 శాతం పెరిగాయని వెల్లడించారు. వ్యవస్థీకృత నేరాలు 25 నుంచి 451కు పెరిగి 1,704 శాతం వృద్ధిని నమోదు చేశాయని అన్నారు. ట్రాఫిక్ నేరాలు 29,130 నుంచి 31,891కు పెరిగి 9.48 శాతం వృద్ధి చెందాయన్నారు.

## ముఖ్యమంత్రికి రాఖీలు కట్టిన మహిళా మంత్రులు

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమాల్లో వరంగల్ జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తోన్న కొండా సురేఖ పాల్గొనలేదు. ముఖ్యమంత్రి పర్యటనలో స్థానిక మంత్రి పాల్గొనకపోవడం చర్చనీయాంశమైంది. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని మంత్రి కొండా సురేఖ తీవ్ర స్థాయిలో వ్యతిరేకిస్తున్నారు. తమ వర్గీయులను అణగదొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. మరోవైపు పరకాల బహిరంగ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి వచ్చే ఎన్నికల్లో రేవూరి ప్రకాశ్‌రెడ్డిని భారీ ఆధిక్యతతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్నికల్లో రేవూరే అభ్యర్థి అన్న సంకేతం ఇచ్చినట్లయ్యింది. ఇది జరిగిన మరుసటి రోజే కొండా సురేఖ కుమార్తె పరకాల నియోజకవర్గంలోని గీసుకొండలో సభ ఏర్పాటు చేసి ముఖ్యమంత్రిపైన, స్థానిక ఎమ్మెల్యేపైన తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేయడంతో పాటు వచ్చే ఎన్నికల్లో ఇక్కడి నుంచి పోటీచేస్తానని చెప్పారు. సుస్మిత చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ అధిష్ఠానం కూడా సీరియస్‌గా తీసుకొన్నట్లు సమాచారం. నేరుగా ముఖ్యమంత్రి పై చేసిన విమర్శలు, ఆరోపణలు కాంగ్రెస్‌లో తీవ్ర స్థాయిలో చర్చనీయాంశంగా మారాయి. ఈ వ్యవహారంలో పీసీసీ క్రమశిక్షణా కమిటీ మంత్రి కొండా సురేఖకు నోటీసు ఇవ్వగా, కుమార్తె చేసిన ఆరోపణలకు తానెలా బాధ్యురాలిని అవుతానని సమాధానం ఇచ్చారు. క్రమశిక్షణా రాహిత్యంగా భావించి నోటీసులివ్వడంతోనే పరిమితం కాకుండా చర్యలకు కూడా ఉపక్రమించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో సీఎం నివాసానికి కొండా సురేఖ వెళ్లడం చర్చనీయాంశంగా మారింది. ఇదిలావుంటే బ్రహ్మకుమారీలు, హోంగార్డులు, మహిళా కానిస్టేబుళ్లు కూడా సిఎం రేవంత్ రెడ్డికి రాఖీలు కట్టారు. వారి పట్ల సిఎం రేవంత్ వాత్సత్యం ప్రకటించారు.

## గవర్నర్‌ను పరామర్శించిన భట్టి

(మొదటి పేజీ తరువాయి)

అనంతరం డిశ్చార్జ్ అయ్యి లోక్ భవన్‌కు చేరుకున్న గవర్నర్ ని శుక్రవారం సాయంత్రం ఉప ముఖ్యమంత్రి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని డిప్యూటీ సీఎం ఆకాంక్షించారు. అలాగే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు కూడా గవర్నర్‌ను వేరుగా పరామర్శించారు. ఆయన ఆరోగ్యంపై ఆరా తీసారు.

## అర్హులందరికీ ఇళ్లు కేటాయిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

లక్కీడ్రాలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి.. అర్హులైన పేదలందరికీ నిష్పక్షపాతంగా ఇళు ఇస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవానికి చిహ్నంగా రూ. వందల కోట్లు ధర పలికే భూముల్లోనూ ఇళ్లు నిర్మించి ఇస్తామన్నారు. మొదటివిడతలో కులం, మతం, పార్టీ చూడకుండా అర్హులందరికీ ఇళ్లు ఇచ్చామని, మరో 10 రోజుల్లో రెండో విడత జాబితా విడుదల చేస్తామన్నారు. 16 నియోజకవర్గాల్లో స్థలాలు సేకరించి టెండర్లు పూర్తిచేశామన్నారు. రెండు, మూడు రోజుల్లో టవర్ల నిర్మాణం ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. ఇళ్ల రిజిస్ట్రేషన్‌కు ఎలాంటి ఛార్జీలు వసూలు చేయట్లేదన్నారు. పదేళ్ల తర్వాత ఇంటిని అమ్ముకునే హక్కు లబ్దిదారులకు ఉందన్నారు. రిజిస్ట్రేషన్ పూర్తయిన తర్వాత ఇంటిని తాకట్టు పెట్టుకునేందుకు అనుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు.

## పొంచి ఉన్న మరో వరద ముప్పు

**ఖాట్మండు, ఆగస్టు28 :** నేపాల్‌లో పెను విషాదాన్ని మిగిల్చిన వరదలలో మరణించిన వారి సంఖ్య శుక్రవారం 547కు చేరింది. సహాయ కార్యక్రమాలు కొనసాగు తుండడంతో శిధిలాల నుంచి మరిన్ని మృతదేహాలు బయటపడుతున్నాయి. భొటెకోషి నది ప్రాంతంలో నీటి మట్టం పెరుగుతుండడంతో మరోసారి వరద ముప్పు పొంచి ఉన్నదన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. రెండు రోజుల క్రితం ఆకస్మికంగా ముంచుకొచ్చిన వరదలతో తీవ్ర నష్టం వాటిల్లిన ప్రదేశంలో నీటి మట్టాలు పెరుగుతున్నాయని, దీంతో ఆ ప్రాంతంలో మళ్లీ వరదలు సంభవించే అవకాశం ఉన్నదని నేషనల్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ అండ్ మేనేజ్‌మెంట్ అథారిటీ (ఎన్‌డీఆరఆరఎంఏ) తెలిపింది. బుధవారం వరదలు సంభవించిన ప్రాంతంలోనే బురదతో కూడిన నీటి మట్టం పెరిగిందని, కాబట్టి ఆ ప్రదేశాన్ని మరోసారి వరద నీరు ముంచెత్తవచ్చునని హెచ్చరించింది. **భారత పర్యాటకులను కలిసిన రాయబారి** వరదల కారణంగా హిమాలయ ప్రాంతాల నుంచి ఖాళీ చేయించిన భార తీయ పర్యాటకులను నేపాల్‌లోని భారత రాయబారి శ్రీవాత్సవ శుక్రవారం కలుసు కున్నారు. ఇండిగో విమానంలో ఖాట్మండు నుంచి భారత్‌కు బయలుదేరిన పర్యాటకులకు ఆయన త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో వీడ్కోలు పలి కారు. ఇదిలావుండగా టిబెట్‌లోని చైనా - నేపాల్ సరిహద్దులో సంభవించిన వరదల్లో ఐదుగురు చనిపోయారని, 260 మంది విదేశీయులు సహా 558 మంది జాడ తెలియడం లేదని చైనా తెలిపింది. కాగా విపత్తు సహాయ నిధికి నెల జీతం విరాళంగా అందించాలని నేపాల్ ప్రధాని బాలేంద్ర షా, ఆయన క్యాబినెట్ సహచరులు నిర్ణయించారు. శుక్రవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారని ఖాట్మండు పోస్ట్ పత్రిక తెలియజేసింది. ఆకస్మిక వరదలలో నష్టపోయిన వ్యక్తులు, వ్యాపారుల కోసం సహాయ, ఆర్థిక, పునరావాస ప్యాకేజీని రూపొందించాలని ఆర్థిక మంత్రిత్వ శాఖను క్యాబినెట్ ఆదేశించింది.

## సెప్టెంబర్ 2 నుంచి బీఆర్ఎస్ పోరుబాట

(మొదటి పేజీ తరువాయి)



కేంద్రాల్లో ధర్నాలు, 3న వ్యవసాయ విధ్వంసంపై అన్ని నియోజకవర్గాల్లో రైతు సదస్సులు, నిరసనలు, 4న మహిళలకు ఇచ్చిన హామీల అమలు వైఫల్యంపై ఆందోళనా కార్యక్రమాలు, 5న ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్‌పై పోరాటం, 6న హైదరాబాద్‌లో నగర సమస్యలపై ఆటోలతో భారీ ర్యాలీ, 7న, ప్రజావాణి కేంద్రాల్లో కాంగ్రెస్ హామీల వైఫల్యంపై వినతిపత్రాలు 8న వారం రోజుల పోరాట కార్యక్రమాలపై అన్ని జిల్లా కేంద్రాల్లో ప్రెస్‌మీట్లు, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించాలని పార్టీ శ్రేణులను కోరారు. అలాగే సెప్టెంబర్ 10న ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాల నిరసనలకు బీఆర్ఎస్ పార్టీ తరపున సంఘీభావం తెలియజేయాలన్నారు. మొత్తం కార్యక్రమాలను పార్టీ కేంద్ర కార్యాలయం ఎప్పటికప్పుడు సమన్వయం చేస్తుందని కేటీఆర్ తెలిపారు. ప్రతి కార్యక్రమంపై నివేదికలు తీసుకోవడంతోపాటు పార్టీ కేడర్‌ను అప్రమత్తం చేసి నాయకులకు అవసరమైన మార్గదర్శకాలు అందజేస్తామని చెప్పారు. పార్టీ నిర్దేశించిన కార్యాచరణను ప్రతి ఒక్కరూ తమ తమ కార్యక్షేత్రాల్లో విజయవంతం చేసి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని విజ్ఞప్తి చేశారు.

నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక
శనివారం, ఆగస్టు 29, 2026



## ఎస్.టి.యు.టి.ఎస్. జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా బాధ్యత స్వీకరించిన బి. రాజేందర్



**ఖానాపూర్, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** ఎస్.టి.యు.టి.ఎస్. నిర్మల్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులుగా బి. రాజేందర్‌ను నియమించారు. నిర్మల్‌లో జరిగిన ప్రత్యేక సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఎస్. భూమన్న యాదవ్, ప్రధాన కార్యదర్శి జె. లక్ష్మణ్ ఈ నియామకాన్ని ప్రకటించారు. ఇటీవల పదవీ విరమణ పొందిన వాల్గొట్ శ్రీనివాస్ స్థానంలో రాజేందర్‌ను నియమిస్తూ జిల్లా కమిటీ నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుట్టు గజేందర్ మాట్లాడుతూ సంఘం కోసం నిబద్ధతతో పనిచేసే నాయకులను గుర్తించి బాధ్యతలు అప్పగిస్తుందని తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, విద్యారంగ పరిరక్షణ, హక్కుల సాధన కోసం ఎస్.టి.యు. నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిం చిన మహా ధర్నా విజయవంతమైందని, సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టాలని, సెప్టెంబర్ 10న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి బి. వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు విశ్వేశ్వరరావు, మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు లక్ష్మీనారాయణ, ఎస్. బాలాజీ, దాసరి రాజన్న, గంగాధర్, మఠం పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు




**ఖానాపూర్, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఖానాపూర్ పట్టణంలో వేడుకలు ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో బంజారా సోదరీమణులు, మహిళా కౌన్సిలర్లు, మలేషియా బాధిత కుటుంబ సభ్యులు భూక్యా జాన్సన్ నాయక్‌కు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు ఆయనను అన్నగా భావిస్తూ ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నారని, కష్టకాలంలో చేసిన సహాయాన్ని మరువలేమని పేర్కొన్నారు. జాన్సన్ నాయక్ మాట్లాడుతూ రక్షాబంధన్ పండుగ ప్రేమ, ఆప్యాయత, రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటానని తెలిపారు. పట్టణంలో రాఖీ షాపులు, స్వీట్ షాపులు మహిళలతో సందడిగా మారాయి. సోదరులకు రాఖీలు కట్టేందుకు మహిళలు అధిక సంఖ్యలో తమ గ్రామాలకు చేరుకున్నారు. చిన్నారులు కూడా రాఖీలు కట్టి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఏడవ వార్డులో కౌన్సిలర్ నిమ్మల రమేష్ దంపతులను కాలనీవాసులు రాఖీ కట్టి సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు. ఖానాపూర్ మండలమంతా రక్షాబంధన్ వేడుకలు సోదరభావంతో, ఆనందంగా నిర్వహించబడ్డాయి.

## బీఎస్ఎన్ఎల్ టవర్ స్థల పరిశీలన



**ఖానాపూర్, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** ఖానాపూర్ మండలంలోని బావాపూర్ ఆర్ గ్రామంలో బీఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటు కోసం అధికారులు స్థల పరిశీలన చేశారు. గ్రామపంచాయతీ అధికారులు, గ్రామస్తులు సహకరించగా, టవర్ ఏర్పాట్లు పూర్తయితే గ్రామంలో మొబైల్ నెట్‌వర్క్ సౌకర్యం అందుబాటులోకి రానుంది.

## శాతవాహన యూనివర్సిటీలో ఎంబీఏ స్పాట్ అడ్మిషన్లకు ఆహ్వానం



**కరీంనగర్, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** 2026--27 విద్యా సంవత్సరానికి ఎంబీఏ ప్రోగ్రామ్‌లో ప్రవేశాల కోసం శాతవాహన యూనివర్సిటీ పరిధిలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో సెప్టెంబర్ 1న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ డా. ఎన్.వి. శ్రీరంగ ప్రసాద్ తెలిపారు. టిజిఐసిఈటి--2026లో అర్హత సాధించిన అభ్యర్థులతో పాటు అర్హత సాధించని వారు కూడా ఈ స్పాట్ అడ్మిషన్లకు హాజరుకావచ్చని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు, అవసరమైన ఫీజుతో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కళాశాలకు హాజరుకావాలని సూచించారు. ఖాళీల వివరాలు, మార్గదర్శకాలు టిజిఐసిఈటి అధికారిక వెబ్‌సైట్‌తో పాటు యూనివర్సిటీ నోటీస్ బోర్డుల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మరిన్ని వివరాల కోసం 9000283238 నంబర్‌లో సంప్రదించవచ్చని ప్రిన్సిపాల్ వెల్లడించారు.

## అన్నాచెల్లెళ్ల ప్రేమకు ప్రతిగా రక్షాబంధన్



**కరీంనగర్, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను పురస్కరించుకొని కరీంనగర్‌లో వేడుకలు ఘనంగా జరిగాయి. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగర పాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ క్యాంపు కార్యాలయంలో రాఖీ వేడుకలు నిర్వహించారు. కార్పొరేటర్లు సుదగోని మాధవి, కృష్ణ గౌడ్, గుగ్గిళ్ళ జయశ్రీ, శ్రీనివాస్‌తో పాటు బ్రహ్మకుమారీస్ సోదరీ మ ణులు, భగత్‌నగర్‌కు చెందిన కవిత మరియు ఇతర మహిళలు పాల్గొని రాఖీలు కట్టారు. ఈ సం దర్భంగా సునీల్ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి రక్షాబంధన్ పండుగ సజీవ ప్రతీక అని పేర్కొ న్నారు. తనపై ప్రేమాభిమానంతో రాఖీలు కట్టిన సోదరీమణులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అన్నాచెల్లెళ్ల ఆత్మీయతకు రాఖీ ప్రతీక



**కరీంనగర్, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** రక్షాబంధన్ పండుగను పురస్కరించుకొని కరీంనగర్‌లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, ఎంపీ బండి సంజయ్‌కు ఆయన సోదరి శైలజ రాఖీ కట్టారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ రక్షాబంధన్ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అని, ప్రతి సోదరుడు ఆడబిడ్డలకు అండగా నిలవాలని, ప్రజలు పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# ఆడబిడ్డలకు ప్రతి సోదరుడు అండగా నిలవాలి




**కరీంనగర్, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** రాఖీ పౌర్ణమి సందర్భంగా అన్నాచెల్లెళ్ల అనుబంధాన్ని ప్రతిబింబించేలా కరీంనగర్ పట్టణం, రూరల్ ప్రాంతాల్లో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. కేర్ నియో హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో అనాథ ఆశ్రమంలో విద్యార్థులు, పెద్దలు పరస్పరం రాఖీలు కట్టి సోదరభావాన్ని చాటుకున్నారు. రాఖీ పండుగ ప్రేమ, బాధ్యత, రక్షణకు ప్రతీక అని నిర్వాహకులు పేర్కొన్నారు. కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో మహిళా పోలీస్ సిబ్బంది సహచరులకు రాఖీలు కట్టి స్వీట్లు పంచుకున్నారు. సీఐ అనుముల నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ రాఖీ పండుగ సోదర--సోదరీమణుల మధ్య ఆప్యాయతకు ప్రతీక అని, పోలీస్ సిబ్బంది కుటుంబ సభ్యుల మాదిరిగా ఐకమత్యంతో పనిచేయాలని అన్నారు. సుడా మాజీ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డికి ఆయన సోదరి కవిత రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా వేడుకల్లో పాల్గొన్నారు. రాఖీ పండుగతో కరీంనగర్ పట్టణం, రూరల్ ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొంది. సోదరసోద రీమణుల ప్రేమ, ఆప్యాయతకు అద్దం పట్టిన ఈ వేడుకలు అందరినీ ఆకట్టుకున్నాయి.

# విద్యుత్ ఉద్యమ అమరవీరులకు వామపక్ష ఘన నివాళి




**కరీంనగర్, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన విద్యుత్ సంస్కరణల చట్టం రద్దు అయ్యేంతవరకు పోరాటం కొనసాగిస్తామని వామపక్ష పార్టీలు స్పష్టం చేశాయి. బద్దం ఎల్లారెడ్డి భవన్లో సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, ఏఐఎఫ్‌బి ఆధ్వర్యంలో విద్యుత్ ఉద్యమ అమరవీరుల స్థూపం వద్ద పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 26 ఏళ్ల క్రితం బషీర్‌బాగ్ వద్ద జరిగిన పోలీసుల కాల్పుల్లో బాలస్వామి, విష్ణువర్ధన్, రామకృష్ణలు అమరులయ్యారని, వారి త్యాగాల ఫలితంగా విద్యుత్ ప్రైవేటీకరణ ఆగిపోయి, నేటికీ రైతులకు ఉచిత విద్యుత్ అందుతోందని గుర్తు చేశారు. ప్రభుత్వరంగ విద్యుత్ సంస్థలను కార్పొరేట్లకు అప్పగించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, అదానీ--అంబానీలకు లాభాలు వచ్చేలా చట్టాలు రూపొందిస్తున్నారని వారు విమర్శించారు. విద్యుత్ రంగం ప్రైవేటు చేతుల్లోకి వెళితే దేశ ప్రజల భవిష్యత్తే అంధకారమవుతుందని హెచ్చరించారు. అమరవీరుల స్ఫూర్తితో విద్యుత్ సంస్కరణల చట్టం రద్దు అయ్యేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయి. కార్యక్రమంలో మిల్కురి వాసుదేవరెడ్డి, కొయ్యడ సృజన్ కుమార్, అంబటి జోజిరెడ్డి, జిందం ప్రసాద్, బోయిని అశోక్, పైడిపల్లి రాజు, కసిరెడ్డి మణికంఠ రెడ్డి, బూడిద సదాశివ, గుడికందుల సత్యం, గిట్ల ముకుంద రెడ్డి, డి. నరేష్ పటేల్, గజ్జల శ్రీకాంత్, రాయికంటి శ్రీనివాస్, పుల్లెల మల్లయ్య, బాకం ఆంజనేయులు, నగునూరి రమేష్, నునావత్ శ్రీనివాస్, సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారీగా మత్తు పదార్థాల స్వాధీనం చేసుకున్న పోలీసులు



**కరీంనగర్, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** కరీంనగర్ రూరల్ పోలీసులు భారీగా హాష్ ఆయిల్, గంజాయి, డ్రగ్ ట్యాబ్లెట్లు స్వాధీనం చేసి తొమ్మిది మంది యువకులను అరెస్ట్ చేశారు. స్వాధీనం చేసిన మత్తు పదార్థాల విలువ ప్రభుత్వ అంచనా ప్రకారం రూ.6.50 లక్షలు. బొమ్మకల్‌లో నేచర్ క్యూర్ హాస్పిటల్ సమీపంలో అనుమానాస్పదంగా గుమిగూడిన యువకులను అదుపులోకి తీసుకుని విచారించగా, వారు కరీంనగర్, మంచిర్యాల, జగిత్యాల, సిరిసిల్ల ప్రాంతాలకు చెందినవారని, గత కొంతకాలంగా హాష్ ఆయిల్, గంజాయి సేకరించి విక్రయిస్తున్నట్లు వెల్లడించారు. వారి వద్ద 500 గ్రాముల హాష్ ఆయిల్, 500 గ్రాముల గంజాయి, 60 డ్రగ్ ట్యాబ్లెట్లు, 14 సిరంజీలు, వినియోగ పరికరాలు, 8 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేశారు. డ్రగ్ ట్యాబ్లెట్లు డీమార్ట్ సమీపంలోని మెడికల్ షాప్ నుంచి కొనుగోలు చేసినట్లు విచారణలో బయటపడటంతో షాప్ నిర్వాహకుడిపై కూడా కేసు నమోదు చేశారు. నిందితులపై ఎన్‌డిపిఎస్ చట్టం కింద కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. స్వాధీనం చేసిన పదార్థాలను ఎఫ్ఎస్ఎల్‌కు పంపించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని అధికారులు సూచించారు. ఈ కేసులో చాకచక్యంగా దాడి నిర్వహించిన రూరల్ ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి, ఎస్ఐ లక్ష్మారెడ్డి, పోలీస్ సిబ్బందిని కమిషనర్ గౌష్ అలాం, ఏసీపీ విజయ్ కుమార్ అభినందించారు.

# వర్షాభావంతో రైతుల విలవిల సీపీఐ ఎంఎల్



**నందికొట్కూరు, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** ఎల్‌నినో ప్రభావం, తీవ్ర వర్షాభావంతో పంటలు నష్టపోయి రైతులు విలవిలాడుతున్నారని, వెంటనే కరువు మండలాలుగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. పాములపాడు మండల కేంద్రంలో జరిగిన ప్రజా వినతి సమావేశంలో ఆయన జాయింట్ కలెక్టర్ సూరత్ ధనుంజయ్‌కు వినతిపత్రం అందజేశారు. ఖరీఫ్ పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, లింగాల ఎత్తిపోతల పథకానికి రూ.20 లక్షలు మంజూరు చేసి మరమ్మతులు చేపట్టాలని, పాములపాడు--చెలిమిల మధ్య బిటి రోడ్డు నిర్మించాలని కోరారు. ముచ్చుమర్రి లిఫ్ట్ ద్వారా కేసీ కెనాల్ రైతులకు సాగు నీరు అందించాలని, కాకనాల చెరువును నింపాలని, మిడుతూరు ఎత్తిపోతల పథకానికి రూ.60 కోట్లు విడుదల చేసి పనులు ప్రారంభించాలని, అలగనూరు రిజర్వాయర్ కట్టకు రూ.36 కోట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రైతులను ఆదుకోకపోతే గ్రామాల్లో తీవ్ర ఆర్థిక సంక్షోభం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా కార్యదర్శి షేక్ బీబీ, మండల నాయకులు పాల్గొన్నారు.

# రాఖీ బంధంతో ఎమ్మెల్యే ఇంట సందడి

**– సోదరీమణుల ప్రేమాభిమానాలతో రాఖీ పౌర్ణమి వేడుకలు**



**ఆమనగల్లు, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ఆయన సోదరీమణులు యశోదమ్మ, రామేశ్వరమ్మ రాఖీలు కట్టి ఆప్యాయంగా శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం జరిగిన ఈ వేడుకల్లో ఎమ్మెల్యే సోదరీమణుల ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నియోజకవర్గంలోని సోదరీమణులందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. సోదర--సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధాలకు ప్రతీకగా నిలిచే ఈ పవిత్ర పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, ఐక్యత, సంతోషాలను నింపాలని ఆకాంక్షించారు. ప్రతి సోదరి సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి రాఖీ పౌర్ణమి వేడుకల్లో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు. కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసే ఇలాంటి పండుగలను సోదరభావంతో జరుపుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి మాధవి, కుమారుడు కృష్ణవంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికత.. ఆత్మీయత.. ప్రతిభకు సత్కారం!

**– భక్త మార్కండేయ దేవస్థానంలో 40వ నూలు పూర్ణిమ వేడుకలు**



**ఆమనగల్లు, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆమనగల్లు పట్టణంలోని భక్త మార్కండేయ దేవస్థానంలో 40వ నూలు పూర్ణిమను పురస్కరించుకుని గాయత్రీ యజ్ఞోపవీత ధారణ కార్యక్రమాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ భక్త మార్కండేయ దేవస్థానం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు, సభ్యులు, భక్తులు పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గాయత్రీ యజ్ఞోపవీత ధారణ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఇటీవల వెలువడిన పదో తరగతి ఫలితాల్లో 500కు పైగా మార్కులు సాధించిన పద్మశాలి విద్యార్థులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమానికి ఆమనగల్లు మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు చైర్మన్ పత్య నాయక్‌ను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు విద్యతో పాటు తమ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని పలువురు సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎంగలి భాగ్యమ్మ రఘు, పాపిశెట్టి రాము, పుల్లారెడ్డి అనుష శ్రీశైలం, పద్మశాలి సంఘం నాయకులు గాజుల సత్యరాములు, చెర్కు రవి, గాజుల శ్రీను, అవ్వారి శివలింగం, అప్పం శ్రీను, బీమనపల్లి దుర్గయ్య, దోర్నాల ఈశ్వరయ్య, అప్పం రాఘవ, చిలువేరు వాసు, భావండ్ల శంకర్, రాజు, తిరుపతయ్య, యాదగిరి, భావండ్ల భాస్కర్, చంద్రమౌళి, శ్రీను, కోట అశోక్, వివేక్, రవి, రవీందర్, శ్రీధర్, మహేష్, దినేష్, రామాంజనేయులు, వెంకటేష్, శ్రీనివాసులు, రవి, నరేష్, పెద్దయ్య, శివ, సత్యం, నాయకులు పూసల సత్యం, గణేష్, వెంకటేష్, దేవరశెట్టి మహేష్, శివచారి తదితరులు పాల్గొన్నారు.

నీలగిరి ఎక్స్‌ప్రెస్
తెలుగు దినపత్రిక



# మూడు జిల్లాల ఆదివాసీ కాంగ్రెస్ ఇన్‌చార్జిగా కృష్ణ నాయక్

**- సంగారెడ్డి, మెదక్, గద్వాల్ జిల్లాల ఎంపిక ప్రక్రియ బాధ్యతలు**
**- పార్టీ బలోపేతానికి కృషి చేస్తా.. సహకరించిన నేతలకు కృతజ్ఞతలు**



**ఆమనగల్లు, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుల ఎంపిక ప్రక్రియలో భాగంగా సంగారెడ్డి, మెదక్, గద్వాల్ జిల్లాల ఇన్‌చార్జిగా కృష్ణ నాయక్‌కు బాధ్యతలు అప్పగించారు. మూడు జిల్లాల్లో ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుల ఎంపిక ప్రక్రియను సమన్వయం చేస్తూ పార్టీ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లే బాధ్యతను ఆయన నిర్వహించనున్నారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృష్ణ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా తనను ప్రోత్సహించిన తెలంగాణ రాష్ట్ర ఆదివాసీ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి, ఏఐసీసీ కార్యదర్శి వంశీచంద్ రెడ్డిలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని కృష్ణ నాయక్ పేర్కొన్నారు. ఆదివాసీ కాంగ్రెస్‌ను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తల సమన్వయంతో కృషి చేస్తానని తెలిపారు.

# జంగారెడ్డిపల్లి అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం

**- మిషన్ భగీరథ పైపులైన్ మరమ్మతులు పూర్తి.. కౌన్సిలర్ దుడ్డు ఆంజనేయులు యాదవ్**



**ఆమనగల్లు, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు జంగారెడ్డిపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి మున్సిపాలిటీలో ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తామని కౌన్సిలర్ దుడ్డు ఆంజనేయులు యాదవ్ అన్నారు. గ్రామంలో మిషన్ భగీరథ పైపులైన్ పగిలిపోవడంతో తాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని గ్రామస్తులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన కౌన్సిలర్ శుక్రవారం పైపులైన్‌కు మరమ్మతులు చేయించారు. మున్సిపల్ కమిషనర్ రాఘవేందర్ రెడ్డితో కలిసి మరమ్మతు పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు యాదవ్ మాట్లాడుతూ.. గ్రామంలో తాగునీరు, పారిశుధ్య సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. విడతల వారీగా సీసీ రోడ్లు, అంతర్గత మురుగు కాల్వల నిర్మాణం చేపట్టి మౌలిక వసతులను మెరుగుపరుస్తామని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధిలో ప్రజలంతా రాజకీయాలకు అతీతంగా భాగస్వాములు కావాలని కోరారు. గ్రామంలో అవసరమైన మౌలిక వసతులను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు. ప్రజల సహకారంతో జంగారెడ్డిపల్లిను అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని కౌన్సిలర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయం వేదికగా రాఖీ బంధం

**- ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు**



**ఆమనగల్లు, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 15వ వార్డు శివాలయం కాలనీలోని శివాలయంలో ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సోదరభావానికి, ప్రేమానుబంధాలకు ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సరస్వతి శిశు మందిర్ అధ్యక్షులు చంద్రశేఖర్, దొంతు విశ్వనాథం, జంతు సత్యం, గుజ్జరి తిరుపతి రాజు, మాధవాచారి, చుక్కల లక్ష్మణ్, ఆలయ పూజారి చెరుకు శివ, గాజుల తిరుపతయ్య, గాజుల చంద్రమౌళి, గాజుల రమేష్, ఉప్పరి శివ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మహిళా మూర్తులు, చిన్నారులు కూడా పాల్గొని రాఖీలు కట్టుకుని రక్షాబంధన్ పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ సందర్భంగా రక్షాబంధన్ ప్రాధాన్యతను వివరించి, సమాజంలో సోదరభావం, ఐక్యత, పరస్పర ప్రేమాభిమానాలను పెంపొం దించుకోవాల్సిన అవసరాన్ని నిర్వాహకులు వివరించారు. అనంతరం పాల్గొ న్నవారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ రాఖీ పండుగను సంతోషంగా జరు పుకున్నారు.

## రక్షా బంధన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రక్షా బంధన్ పండుగ సందర్భంగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కుటుంబ సభ్యులతో కలిసి రాఖీ వేడుకల్లో పాల్గొని జిల్లావాసులకు శుభాకాంక్షలు తెలిపారు.

అచ్చంపేట పట్టణ కేంద్రంలో జరిగిన రాఖీ పౌర్ణమి వేడుకల్లో ఎమ్మెల్యే తన అక్కాచెల్లెళ్లు, సోదరీమణులతో కలిసి ఆనందో త్సాహాల మధ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సోదరీమణులు ఎమ్మెల్యేకు ప్రేమపూర్వకంగా రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ, రక్షా బంధన్ పండుగ సోదర, సోదరీమణుల మధ్య ప్రేమ, అనుబంధం, ఆప్యాయతకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. తోడబుట్టిన వారితో కలిసి పండుగను జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

సోదరీమణుల నుంచి రాఖీలు కట్టించుకుని, వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసే గొప్ప భారతీయ సంప్రదాయ పండుగ రాఖీ పౌర్ణమి అని అన్నారు.

జిల్లాలోని సోదరులు, సోదరీమణులందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, అక్కాచెల్లెళ్ల ప్రేమాభిమానాలు, అనుబంధాలు కలకాలం కొనసాగాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో సంతోషం, సౌభ్రాతృత్వం, సుఖశాంతులు నెలకొనాలని కోరుకున్నారు.

# నియోజకవర్గ ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**కల్వకుర్తి, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సోదరీ సోదరుల ప్రేమాభిమానాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ భారతీయ సంస్కృతిలో విశిష్ట స్థానాన్ని కలిగి ఉందన్నారు. మానవ సంబంధాలలో అత్యంత గొప్పదైన బంధం సహోదరత్వమని పేర్కొన్నారు. అక్కా తమ్ముళ్లు, అన్నా చెల్లెళ్ల మధ్య ఉండే ఆప్యాయత, అనుబంధాన్ని మరింత బలోపేతం చేసే పండుగ రక్షా బంధన్ అని తెలిపారు. హిందువుల ముఖ్యమైన పండుగల్లో రాఖీ పండుగ ఒకటిగా ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు.

సహోదరత్వానికి ప్రతీకగా నిలిచిన రక్షా బంధన్ పర్వదినం భారత కుటుంబ వ్యవస్థలో ప్రత్యేక సాంప్రదాయ, సాంస్కృతిక వేడుకగా కొనసాగుతోందని జైపాల్ యాదవ్ పేర్కొన్నారు.

ద్వేషం, స్వార్థం విడిచిపెట్టి దేశ ప్రజలందరూ సౌభ్రాతృత్వంతో, పరస్పర ప్రేమాభిమానాలతో కలిసిమెలిసి జీవించాలని ఆయన ఆకాంక్షించారు. వసుధైక కుటుంబ భావన ప్రతి ఇంటిలో, ప్రతి మనసులో బలపడాలని కోరుకుంటూ కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో నూతన విద్యుత్ సవరణ చట్టం రద్దయ్యే వరకు పోరాడుదాం

**- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు**



**కల్వకుర్తి, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో నూతన విద్యుత్ సవరణ చట్టం రద్దయ్యే వరకు పోరాటాలు కొనసాగించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. ఆంజనేయులు పిలుపునిచ్చారు.

విద్యుత్ అమరవీరుల స్మారక దినోత్సవాన్ని పురస్కరించుకుని కల్వకుర్తి అంబేద్కర్ చౌరస్తాలో గురువారం సీపీఎం ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. 2000 ఆగస్టు 28న హైదరాబాద్‌లో జరిగిన విద్యుత్ ఉద్యమంలో అమరులైన రామకృష్ణ, బాలస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంప్లాయిస్ వాయిస్ పత్రిక ఎడిటర్ కె. వెంకటేశ్వర్లు అమరవీరులకు పూలమాల వేసి నివాళి అర్పించారు.

ఈ సందర్భంగా బి. ఆంజనేయులు మాట్లాడుతూ, 2000 సంవత్సరంలో విద్యుత్ చార్జీల పెంపు, విద్యుత్ రంగ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ వద్ద జరిగిన భారీ ఉద్యమంపై అప్పటి ప్రభుత్వం కాల్పులు జరపడంతో ముగ్గురు అమరులయ్యారని గుర్తు చేశారు.

ఆ ఉద్యమాల ఫలితంగానే రైతులకు ఉచిత విద్యుత్ వంటి పథకాలు అమల్లోకి వచ్చాయని ఆయన పేర్కొన్నారు. గతంలో విద్యుత్ చార్జీల పెంపుపై ప్రభుత్వాలు వెనుకంజ వేస్తూ వచ్చాయని, అయితే కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యుత్ సవరణ బిల్లు ద్వారా ప్రజలపై అదనపు భారాలు మోపే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు.

విద్యుత్ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధానాలను వ్యతిరేకిస్తూ, నూతన విద్యుత్ సవరణ బిల్లు పూర్తిగా రద్దయ్యే వరకు ప్రజా ఉద్యమాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు ఏపీ మల్లయ్య, పి. పరశురాములు, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, ప్రజానాట్యమండలి నాయకులు జగన్, సీఐటీయూ నాయకులు బాలయ్య, మల్లేష్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గంగుల నివాసంలో రాఖీ సందడి



**కరీంనగర్, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** రాఖీ పౌర్ణమి పండుగను పురస్కరించుకొని కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ నివాసంలో వేడుకలు ఘనంగా జరిగాయి. సోదరీమణులు పుష్పలత, స్వర్ణలత, అరుణలతలు కమలాకర్‌తో పాటు వెంకన్న, సుధాకర్‌లకు రాఖీలు కట్టి ఆయురారోగ్యాలు, క్షేమం కోరుతూ మిఠాయిలు తినిపించారు. ప్రతి ఏటా కుటుంబ సభ్యులు కలుసుకొని రాఖీ కట్టడం ఆనవాయితీగా వస్తోందని వారు తెలిపారు. తదుపరి తరాల మధ్య కూడా వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. కమలాకర్ కుమారునితో పాటు సుధాకర్, వెంకన్న, ప్రభాకర్ కుమారులకు సోదరీమణులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులందరూ ఒక్కచోట చేరి జరుపుకున్న ఈ వేడుకలతో గంగుల నివాసంలో పండుగ వాతావరణం నెలకొంది.

# ఘనంగా ఏఐకేఎంఎస్ 9వ మహాసభల పోస్టర్ల విడుదల



**ఖానాపూర్, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ఖానాపూర్ మండలంలోని బీర్నంది, ఇప్పమడల్లో రాష్ట్ర 9వ మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేశారు. మంచిర్యాల శ్రీనివాస గార్డెన్‌లో సెప్టెంబర్ 8, 9 తేదీల్లో జరగనున్న మహాసభలను విజయవంతం చేయాలని ఉమ్మడి ఆదిలాబాద్, నిర్మల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్.ఆర్. ఉపాలి పిలుపునిచ్చారు. మహాసభకు రాష్ట్ర అధ్యక్షుడు మామిడాల బిక్షపతి అధ్యక్షత వహించనుండగా, ప్రముఖ రచయిత కె. శ్రీనివాస్ ప్రారంభోపన్యాసం చేయనున్నారు. జాతీయ అధ్యక్షుడు వేములపల్లి వెంకటరామయ్య ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు రమీందర్ సింగ్ పాటియాల, జె.వి. చలపతిరావు, వి. కోటేశ్వరరావు, టి. శ్రీనివాస్, మండల వెంకన్న, అజ్మీరా లాల్ కుమార్ తదితరులు ప్రసంగించనున్నారు. రైతు కూలీల సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి గోగు శేఖర్, గూట్ల ప్రసాద్, తోటి ఆశన్న, జాడి లింగన్న, చిన్న రాజన్న, రత్నాల రాజలింగు, జూపల్లి గంగన్న, మేస్త్రం దంబాయి, మేస్త్రం సతీష్, తొడసం భీంరావు, పేంద్రం అర్జున్, అత్రం అరుణ్, పేంద్రం బాపూరావు, మేస్త్రం ఇందుబాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణికులతో కలిసి రాఖీ పండుగ జరుపుకున్న మంత్రి పొన్నం



**హుస్నాబాద్, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** రాఖీ పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సాధారణ ప్రయాణికులతో కలిసి ఆర్టీసీ బస్సులో ప్రయాణించారు. బస్సులో మహిళా ప్రయాణికులు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేయగా, మంత్రి వారిని ఆత్మీయంగా పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్ల సేవలను అభినందిస్తూ వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటివరకు మహిళలు రూ.12 వేల కోట్ల విలువైన ఉచిత ప్రయాణాన్ని పొందారని, పండుగ సందర్భంగా అదనంగా 5 వేల బస్సులను అందుబాటులో ఉంచి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నామని మంత్రి వెల్లడించారు. ప్రజా పాలన ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతున్నాయని, మహిళల సాధికారతకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైకోర్టు న్యాయమూర్తికి ఘన సన్మానం



**కరీంనగర్, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చలపతి రావు కరీంనగర్‌కు వచ్చిన సందర్భంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి సి.హెచ్. కిరణ్ కుమార్‌తో పాటు సీనియర్ న్యాయవాది కుసుంబా కృష్ణారావు, బ్రాహ్మణ సంఘం నేతలు శాలువ, బొకేతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా జస్టిస్ చలపతి రావు మాట్లా డుతూ బార్--బెంచ్ మధ్య మంచి అనుబంధం ఉంటేనే కేసులు త్వరగా పరిష్కారం అవు తాయని, న్యాయవాదులకు సమాజంలో విశిష్ట గుర్తింపు ఉందని పేర్కొన్నారు. మొదటిసారి కరీ ంనగర్ జిల్లాకు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రోటోకాల్ న్యాయమూర్తి చిరాగ్ మెహతా, బార్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు పెంచాల ప్రభాకర్ రావు, తుమ్మనపెల్లి లక్ష్మణ్ రావు, విక్రమ్ రెడ్డి, గంజి స్వరాజ్ బాబు, యం. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1 నుంచి అంగనవాడీ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన

**కరీంనగర్, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న 16 అంగనవాడీ టీచర్ పోస్టులకు దరఖాస్తు చేసిన అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ వచ్చే నెల 1 నుండి 3 వరకు జరుగుతుందని సిడిపిఓ సుగుణ తెలిపారు. సైదాపూర్ మండలంలోని గొడిశాల-1, గొడిశాల-2, సైదాపూర్-1, సైదాపూర్-2, హుజురాబాద్ మండలంలోని శాలపల్లి పోస్టులకు దరఖాస్తు చేసిన అభ్యర్థులకు సెప్టెంబర్ 1న వెరిఫికేషన్ ఉంటుంది. హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని కుమ్మరి వాడ, దుద్దెనపల్లి-1, సర్వాయిపేట అభ్యర్థులకు 2న, గొల్లపల్లి, గడ్డివానిపల్లి, కొత్తపల్లి, గోవిందాపూర్, నాగంపేట, మొల్లపల్లి, వడ్డెరవాడ అభ్యర్థులకు 3న వెరిఫికేషన్ జరుగుతుంది. అభ్యర్థులు ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు హుజురాబాద్ కెసి క్యాంపులోని సిడిపిఓ కార్యాలయానికి అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు.

## బ్యాడ్మింటన్ చాంపియన్లను అభినందించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**గోదావరిఖని, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మహిళల డబుల్స్ విభాగంలో కాంస్య పతకం సాధించిన పుల్లెల గాయత్రి గోపీచంద్--త్రిసా జాలీ జోడీని ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ అభినంది ంచారు. ప్రముఖ కోచ్ పుల్లెల గోపీచంద్‌తో కలిసి వారు ఎమ్మెల్యేను కలిసిన సందర్భంగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఇతర ఎమ్మెల్యేలు, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీవీ లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ క్రీడాకారిణుల ప్రతిభను ప్రశంసిస్తూ, మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## వసతిగృహాల్లో ఘనంగా రాఖీ వేడుకలు



**కరీంనగర్, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** రాఖీ పౌర్ణమి సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి ప్రభుత్వ వయోవృద్ధుల, వికలాంగుల వసతిగృహం మరియు శిశు గృహంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. వసతిగృహంలోని వయోవృద్ధులు, వికలాంగులు, శిశు గృహంలోని చిన్నారులతో కలిసి రాఖీలు కట్టి, స్వీట్లు పంచి పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా సరస్వతి వారితో ఆత్మీయంగా మమేకమై వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకు న్నారు.రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల ప్రేమ, ఆప్యాయత, పరస్పర రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. వసతిగృహాల్లో పండుగల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నివాసితుల్లో కుటుంబ భావన, సంతోషం పెంపొం దుతుందని తెలిపారు. కార్యక్రమంలో మిషన్ వాత్సల్య సిబ్బంది, ప్రొటెక్షన్ ఆఫీసర్ పూదరి శాంత, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది సుందరగిరి సాయికిరణ్, శిశు గృహ ఏఎన్ఎం మెట్టు రమాదేవి, కౌన్సిలర్ కీర్తి, సిబ్బంది, పిల్లలు పాల్గొన్నారు. రాఖీ వేడుకలతో వసతిగృహాల్లో ఆనందం, ఆత్మీయత నిండిపోయింది.

## రెండు పడక గదుల ఇళ్లపై కలెక్టర్ సమీక్ష సమావేశం



**సిద్దిపేట, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** జిల్లాలో నిర్మాణంలో ఉన్న రెండు పడక గదుల ఇళ్ల పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయ సమావేశ మందిరంలో గృహ నిర్మాణ, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ మండలాల వారీగా పనుల పురోగతిని పరిశీలించారు. కాంట్రాక్టర్లతో సమన్వయం చేసుకుని నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని, బిల్లులను సకాలంలో చెల్లించాలన్నారు. నిర్మాణాలు పూర్తయిన గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను అందించేందుకు సిద్ధం చేయాలని సూచించారు. ఇళ్లతో పాటు విద్యుత్, తాగునీరు, సీసీ రోడ్లు, సెప్టిక్ ట్యాంకులు వంటి మౌలిక వసతులు కూడా పూర్తిచేయాలని ఆదేశించారు. సమావేశంలో గృహనిర్మాణ శాఖ పీడీ భగవంత్‌రావు, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాస్, ఈడబ్ల్యూఐడీసీ ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, ఆర్అండ్‌బీ డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

## ఈ నెల 31తో ముగియనున్న చేయూత పించన్ల దరఖాస్తుల గడువు



**సిద్దిపేట, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** చేయూత పథకం కింద కొత్త సామాజిక భద్రతా పింఛన్ల కోసం అర్హులైన వారు ఈ నెల 31లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు. కలెక్టర్ ఛాంబర్‌లో కొత్త పింఛన్ల మంజూరు--2026కు సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత, చేనేత కార్మికులు, రక్త సంబంధిత దివ్యాంగులు, ఫైలేరియా బాధితులకు కొత్త పింఛన్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు అధికారిక అంతర్జాల వేదికలో దరఖాస్తు చేసుకోవాలని, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన వారు గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శి లేదా ఎంపీడీవో కార్యాలయంలో, పట్టణ ప్రాంతాల్లో వార్డు అధికారి లేదా మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో దరఖాస్తులను అందజేయాలని సూచించారు. గడువు ముగిసేలోగా అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి డీఆర్‌డీవో రమేష్, అదనపు డీఆర్‌డీఏ సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల పింఛన్ హామీ అమలు చేయాలని డిమాండ్



**హుస్నాబాద్, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** ఎన్నికల సమయంలో వికలాంగులకు రూ.6 వేల పింఛన్ అందిస్తామని ఇచ్చిన హామీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ సైదాపూర్ మండల కో-ఇన్‌చార్జ్ మొలుగురు అశోక్ మాదిగ డిమాండ్ చేశారు. సైదాపూర్ మండల కేంద్రంలో వీహెచ్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. వికలాంగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇచ్చి వారికి అండగా నిలవాలని సూచించారు. కార్య క్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పొడిశెట్టి అజయ్ మాదిగ ఆధ్వర్యంలో జక్కోజు బిక్షపతి జెండా ఆవిష్కరించారు. మాజీ అధ్యక్షులు, నాయకులు సంఘాల తిరుపతి మాదిగ, గాద పాక అశోక్ మాదిగ, బోరగల రమేష్ మాదిగ, మట్టల రవీందర్ మాదిగ, కొమ్ముల సమ్మయ్య, బత్తుల మోహన్ మాదిగ, పొడిశెట్టి కొమురయ్య, గాదపాక మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుడు మహేందర్‌ను పరామర్శించిన డిప్యూటీ మేయర్



**కరీంనగర్, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీజేపీ నాయకుడు, భగత్‌నగర్‌కు చెందిన మోతే మహేందర్‌ను రాష్ట్ర అధికార ప్రతినిధి, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ పరామర్శించారు. మహేందర్ ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మహేందర్ త్వరగా కోలుకుని మళ్లీ ప్రజా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు.

## ఎంపీ అర్వింద్‌కు రాఖీ కట్టిన బోగ శ్రావణి



**జగిత్యాల, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అర్వింద్ ధర్మపురిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జ్ బోగ శ్రావణి ఆత్మీయంగా కలిసి రాఖీ కట్టారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ సందర్భంగా అర్వింద్‌కు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, విజయాలు కలగాలని శ్రావణి ఆకాంక్షించారు.కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, సింగం పద్మ, గడ్డల లక్ష్మి, సోమలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు స్థలం కేటాయించాలని విజ్ఞప్తి



**పాములపాడు, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** పాములపాడు మండలం బానకచర్ల గ్రామంలో స్కూలుకు స్థలం కేటాయించాలని గ్రామ పెద్దలు, నాయకులు జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.పాములపాడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల వేదికలో ఈ వినతి సమర్పించారు. గ్రామంలో విద్యార్థుల సౌకర్యార్థం స్కూలు స్థలం కేటాయించాలని కోరారు.కార్యక్రమంలో నామ్ నాగేశ్వరరావు, భాస్కర్ రెడ్డి, కృష్ణారెడ్డి, శేఖర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాషా దినోత్సవం

మనసులోని మాట మనతెలుగులోకంటె
పరులభాషయందు పలుకలేము
సకలభాషలందు సరియైన భాషయే
దేశభాషలందు తెలుగులెస్స
కృష్ణదేవరాయ తృష్ణతోన నేర్చె
సకలభాషలెల్ల సంతసముగ
తెలుగు గొప్పదనము తెలిసి తాను పలికె
దేశ భాషలందు తెలుగులెస్స
భాషలందు తెలుగు భాషయే మధురమ్ము
తేనెవలెను నదియు తీయదనము
వెలిగినట్టిభాష వేనోళ్ళ గొప్పగా
దేశభాషలందు తెలుగులెస్స
భువనవిజయమనెడి కవనసభను గూర్చి
ఆదరించెకవుల నాంద్రభోజు
తేనెలొలుగు తెలుగు తెలిసి తా పలికెను
దేశ భాషలందు తెలుగు లెస్స
తెలుగు నేర్చుకున్న తెలివి పెరుగునంట
పరుల భాష నేర్వ పరువు పోవు
అమ్మ ప్రేమ వంటి కమ్మనైన తెలుగు
మరువబోకు నీవు మహిని యెపుడు
అమ్మ ఒడిలొ నేర్చు కమ్మనైన తెలుగు
బాల్య వయసు లోన బాలశిక్ష
గురువు శిక్షతోడ గురుతు చాలను నేర్చ
భవితలోన నీకు భవ్యమగును

మీ
విజయప్రసాద్ నలుమాసు
కవి,తెలుగు బోధకులు
తేనియలు ప్రక్రియ రూపకర్త
రాష్ట్ర ప్రభుత్వ ఉత్తమకవి
పురస్కార గ్రహీత

## గిరి ప్రదక్షిణ చేయడం వల్ల ఆధ్యాత్మిక భావన పెరుగుతుంది

**- ఎలిగేడు సింగిల్ విండో చైర్మన్ సామ రాజేశ్వర్ రెడ్డి**



**ఎలిగేడు, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి క్షేత్రంలో గిరి ప్రదక్షిణ చేయడం వల్ల భక్తుల్లో ఆధ్యాత్మిక చింతన, భక్తి భావం మరింత పెరుగుతుందని ఎలిగేడు సింగిల్ విండో చైర్మన్ సామ రాజేశ్వర్ రెడ్డి, లాలపల్లి సర్పంచ్ ఏలేటి వెంకటరెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో నిర్వహించిన 44వ గిరి ప్రదక్షిణలో కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో కలిసి వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, పౌర్ణమి రోజున భక్తిశ్రద్ధలతో గిరి ప్రదక్షిణ నిర్వహిస్తే ఆంజనేయస్వామి అనుగ్రహం లభించి భక్తుల కోరికలు నెరవేరతాయని విశ్వాసం ఉందన్నారు. గిరి ప్రదక్షిణ ద్వారా మనసుకు ప్రశాంతత కలగడమే కాకుండా ఆధ్యాత్మిక అనుభూతి పెంపొందుతుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవించాలని, రైతులు పండించే పంటలు సమృద్ధిగా పండాలని, గ్రామాలు సుభిక్షంగా ఉండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యు లు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలిగేడు మండలంలో ఘనంగా రాఖీ పౌర్ణమి వేడుకలు



**ఎలిగేడు, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** ఎలిగేడు మండలంలోని గ్రామాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. గ్రామ గ్రామాన కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు కలిసి రాఖీ పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా అక్కాచెల్లెళ్లు తమ అన్నదమ్ములకు రాఖీలు కట్టి, జీవితాంతం తమకు రక్షణగా నిలవాలని ఆకాంక్షించారు. అన్నదమ్ములు సోదరీమణులకు కానుకలు అందజేసి, వారి శ్రేయస్సు కోసం ఆశీర్వదించారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా కుటుంబ సభ్యులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఆత్మీయంగా గడిపారు. ఈ పండుగ సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, అనురాగాలు, పరస్పర బంధాలను మరింత బలోపేతం చేస్తుందని పలువురు పేర్కొన్నారు.
మండలంలోని పలు గ్రామాల్లో చిన్నారులు, యువత, మహిళలు ఉత్సాహంగా పాల్గొని రాఖీ వేడుకలను కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకున్నారు. రాఖీ పండుగ సం దర్భంగా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.

## మర్రిగూడ వెటర్నరీ ఆసుపత్రిలో జేడీ ఆకస్మిక తనిఖీ



**మర్రిగూడ, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మర్రిగూడ మండల కేంద్రంలోని ప్రభుత్వ పశువైద్య ఆసుపత్రిని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ (జేడీ) డాక్టర్ రమేష్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.
ఈ సందర్భంగా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న సేవలు, పలు రికార్డులను పరిశీలించిన జేడీ, మూగజీవాలకు అందుబాటులో ఉన్న మందుల నిల్వలు మరియు వైద్య సేవల వివరాలను మండల పశువైద్యాధికారి డాక్టర్ సురేందర్‌ను అడిగి తెలుసుకున్నారు.పశువుల్లో గాలికుంటు తదితర అంటువ్యాధులు ప్రబలకుండా రైతులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. వ్యాధుల నివారణకు అవసరమైన జాగ్రత్తలు, టీకాల ప్రాధాన్యత గురించి రైతులకు వివరించి, పశుసంరక్షణ చర్యలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు.
పశువైద్య సేవలు గ్రామీణ ప్రాంత రైతులకు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని, ఆసుపత్రిలో అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ డాక్టర్లు ఎల్లేష్, శివ తదితరులు పాల్గొన్నారు.

## అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రాఖీ



**ఆమనగల్లు, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు లక్ష్మీనర్సింహ్మా రెడ్డి, నవనీత దంప తులకు సోదరి చిగురింతలతా మల్లారెడ్డి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న ఆత్మీయత, అనురాగాన్ని చాటుతూ రాఖీ వేడుకను ఆన ందంగా జరుపుకున్నారు. కుటుంబ సభ్యులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ పండుగను సంతోషంగా జరుపుకున్నారు.

## త్రాగునీటి సరఫరాపై కలెక్టర్ సమీక్ష సమావేశం



**మంచిర్యాల, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** ప్రజలకు నిరంతరాయంగా త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు.చెన్నూర్ పట్టణంలో అమృత్ 2.0 పథకం కింద జరుగుతున్న నీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ పైప్‌లైన్ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి, గిరిజన సంక్షేమ బాలుర పాఠశాలలో జరుగుతున్న నిర్మాణాలను పరిశీలించి మౌలిక వసతులు, పౌష్టికాహారం, శుద్ధమైన త్రాగునీరు అందించాలన్నారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. విధులకు గైర్హాజరైన ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇవ్వాలని ఆదేశించారు. తహసిల్దార్ కార్యాలయాలను సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, భూముల రీ సర్వే ప్రక్రియను సమీక్షించారు. రెవెన్యూ రికార్డులను సక్రమంగా సిద్ధం చేసి పారదర్శకంగా సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణపై వార్డు సభలు విజయవంతం

**సుల్తానాబాద్, ఆగస్టు 27 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 7, 8, 11వ వార్డుల్లో నిర్వహించిన వార్డు సభలు విజయవంతంగా ముగిశాయి. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో భాగంగా ఓటర్ల జాబితా సవరణపై ప్రజలకు అవగాహన కల్పించారు. 7వ వార్డులో కౌన్సిలర్ ఉట్ల వరప్రదీప్, 11వ వార్డులో కౌన్సిలర్ కల్వల శంకరమ్మ--ఓదేలు, 8వ వార్డులో కౌన్సిలర్ చింతల రాజు సభల్లో పాల్గొని కొత్త ఓట్ల నమోదు, పేర్ల సవరణ, డబుల్ ఓట్ల తొలగింపు వంటి అంశాలను వివరించారు.సభల్లో ప్రజలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై అవగాహన పొందారు. ప్రజల భాగస్వామ్యంతో వార్డు సభలు విజయవంతంగా ముగిశాయి.

## ఘనంగా రాఖీ సంబరాలు



**కరీంనగర్ / సుల్తానాబాద్, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** కరీంనగర్ నగరపాలక సంస్థలో రక్షాబంధన్ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగాయి. బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయ సోదరీలు కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌కు రాఖీ కట్టి, స్వీట్లు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాఖీ పండుగ రక్త సంబంధాలకే కాకుండా సమాజంలో సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే పవిత్రమైన పండుగ అని, కుటుంబ విలువలు, ప్రేమానురాగాలను గుర్తు చేస్తుందని పేర్కొన్నారు.సుల్తానాబాద్ పట్టణంలో కూడా రాఖీ పండుగ ఘనంగా జరిగింది. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా సోదరీమణులు సంప్రదాయ దుస్తుల్లో అన్నదమ్ములకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని మార్కెట్లు రాఖీ స్టాళ్లతో సందడిగా మారగా, ప్రజలు, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. రాఖీ పండుగ కుటుంబాల్లో ప్రేమ, ఆప్యాయత, ఐక్యతను మరింత బలపరుస్తుందని ప్రజలు పేర్కొన్నారు. పట్టణమంతా రాఖీ సంబరాలతో కళకళలాడింది.

## సంప్రదాయబద్ధంగా రక్షాబంధన్ వేడుకలు



**నందికొట్కూరు, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, ఆత్మీయ బంధాలను బలపరుస్తూ రక్షాబంధన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు.సామాజిక సేవకుడు గుజ్జుల గౌరీశ్వర నాయుడు నివాసంలో అక్కాచెల్లెళ్లు సంప్రదాయబద్ధంగా రాఖీలు కట్టి, తిలకం దిద్ది, మిఠాయిలు తినిపించి సోదర ప్రేమను చాటుకున్నారు. ఈ సంద ర్భంగా గౌరీశ్వర నాయుడు మాట్లాడుతూ రాఖీ కేవలం ఒక దారం కాదని, జీవితాంతం కొనసాగే ప్రేమ, నమ్మకం, బాధ్యతకు ప్రతీక అని పేర్కొన్నారు.కుటుంబ బంధాలు, సంప్ర దా యాలు తరతరాలకు కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వంతెన సమస్యలతో ఇబ్బందులు



**పాములపాడు, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** నంద్యాల జిల్లా పాములపాడు మండలంలో రోడ్లు, వంతెనల సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. కంబాలపల్లె--ఇస్కాల గ్రామాల మధ్య భవనాసి నదిపై వంతెన లేక వర్షాకాలంలో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఇస్కాల గ్రామంలో పాఠశాలకు వెళ్లే మార్గంలో సీసీ రోడ్డు లేక విద్యార్థులు నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం టీడీపీ నాయకులు మేకల జాన్ బాబు ఎమ్మెల్యే జయసూర్య, జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.గ్రామస్తులు వెంటనే వంతెన, సీసీ రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించేందుకై "వన్ మంత్ ఫోర్ విజిట్" నిర్వహణ



**పాములపాడు, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** ప్రజా సమస్యలను గ్రామస్థాయిలోనే పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన "వన్ మంత్ -- ఫోర్ విజిట్" కార్యక్రమం భాగంగా శుక్రవారం పాములపాడు ఎంపీడీవో కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు.జిల్లా కలెక్టర్ కుమారి గనియా, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, ఆత్మకూరు డీఎస్పీ ఆర్.ఆర్. నాయక్ ప్రజల వినతులు స్వీకరించి సంబంధిత అధికారులతో సమస్యలను పరిశీలించారు. భూ రికార్డులు, మ్యూటేషన్లు, డీకేటీ పట్టాలు, హౌస్ సైట్లు, సాగు--తాగునీటి సమస్యలు, పెన్షన్లు, కుటుంబ సమస్యలు వంటి అంశాలపై తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామస్థాయిలో భూవివాదాలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అధికారులు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో సమస్యలు తలెత్తితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని, తక్షణమే పరిష్కారం చూపుతామని డీఎస్పీ పేర్కొన్నారు.కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, ఆర్డీవో, ఉన్నతాధికారులు, సీఐలు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆత్మా సౌజన్యంతో రైతులకు పంట సాగుపై శిక్షణ సదస్సు



**నందికొట్కూరు, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్) :** బ్రాహ్మణకొట్కూరు గ్రామంలో ఆత్మా సౌజన్యంతో రైతులకు పంట సాగుపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ నరసింహులు, సహాయ వ్యవసాయ సంచాలకుడు ఎం. గిరీష్, పీఏసీసీ చైర్మన్ హరి సర్వోత్తం రెడ్డి, మండల వ్యవసాయ అధికారి పి. షేక్ షావలి, విస్తరణాధికారులు, రైతు సేవ కేంద్రం సిబ్బంది, న్యాచురల్ ఫార్మింగ్ సిబ్బంది పాల్గొన్నారు.ఖరీఫ్ పంట కాలంలో ఎల్‌నినో ప్ర భావాన్ని తట్టుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎరువుల యాజమాన్యం, క్రాప్ ఇ న్సూరెన్స్, పీఎం ఎఫ్‌బివై, పంట స్థితిగతులు, ఆ ఫైమ్స్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ, హెచ్‌డిపిఎస్ పత్తి సాగు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతులు శిక్షణ పొందారు.

RNI - TELTEL/2023/87644

## అన్నాచెల్లెళ్ల ఆత్మీయ బంధానికి ప్రతీకగా రక్షాబంధన్ వేడుకలు



నందికొట్కూరు, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): అన్నాచెల్లెళ్ల ఆత్మీయ బంధాన్ని బలపరుస్తూ రక్షాబంధన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పాత్రికేయుడు యల్లిశ్వర్ రెడ్డి కుమారుడు, కూతుళ్లు తమ నివాసంలో రాఖీ పండుగను జరుపుకున్నారు. అక్కాచెల్లెళ్లు అన్నదమ్ములకు రాఖీలు కట్టి, నుదుట కుంకుమ దిద్ది, మిఠాయిలు పంచుకొని ప్రేమానురాగాన్ని చాటుకున్నారు. అనంతరం రాఖీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, సోదరులు, సోదరీమణులు పాల్గొన్నారు.

## ఆచారికి రాఖీ కట్టిన మంగళపల్లి సర్పంచ్

- రాఖీ పౌర్ణమి సందర్భంగా తల్లోజు ఆచారిని కలిసిన సర్పంచ్ మౌనిక శివ



ఆమనగల్లు, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): రాఖీ పౌర్ణమి సందర్భంగా భారతీయ జనతా పార్టీ కల్వకుర్తి నియోజకవర్గ రథసారథి, మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యుడు తల్లోజు ఆచారిని మంగళపల్లి గ్రామ సర్పంచ్ మౌనిక శివ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తల్లోజు ఆచారికి మౌనిక శివ రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా రాఖీ పండుగను పురస్కరించుకుని ఆత్మీయ వాతావరణంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లోజు ఆచారి మౌనిక శివను ఆశీర్వదించి, రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వరికుప్పల శివ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణలో రాంనుంతల ముందడుగు

- సర్పంచ్ శ్రీను నాయక్, ఎంఆర్‌ఓ ఫయాం ఖాద్రి సమక్షంలో ఎస్ఐఆర్ కార్యక్రమం



ఆమనగల్లు, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా రాంనుంతల గ్రామపంచాయతీ పాత కార్యాలయంలో శుక్రవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ వద్యావత్ శ్రీను నాయక్ అధ్యక్షతన, ఆమనగల్లు మండల ఎంఆర్‌ఓ ఫయాం ఖాద్రి సమక్షంలో గ్రామంలోని ఓటర్ల జాబితాకు సంబంధించిన డ్రాఫ్ట్ ఫారాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఓటర్లకు ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై తగిన సూచనలు, అవగాహన కల్పించారు. ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్న వారు తమకు అందించిన డ్రాఫ్ట్ ఫారాలను పూర్తి చేసి, సంబంధిత గుర్తింపు కార్డు ప్రతిని జతచేసి ఈ నెల 29వ తేదీలోపు అందజేయాలని సూచించారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు, లోపాలు లేకుండా సవరణ ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని అధికారులు కోరారు. ప్రతి ఓటరు సవరణ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని, అవసరమైన పత్రాలను గడువులోగా సమర్పించి సహకరించాలని సూచించారు. సరైన ఓటర్ల జాబితా రూపకల్పనలో ప్రజలు పూర్తి సహకారం అందించాలని గ్రామపంచాయతీ పాలకవర్గం కోరింది. కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన మందిర నిర్మాణానికి రూ.51 వేల విరాళం అందజేసిన జూపల్లి భాస్కర్ రావు



కల్వకుర్తి, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): వెల్దండ మండలంలోని నగరగడ్డ తండాలో నిర్మించనున్న శ్రీ మేరమయాడి నూతన దేవాలయ నిర్మాణానికి జూపల్లి భాస్కర్ రావు రూ.51,000 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా నగరగడ్డ తండా నాయకులను కలిసిన ఆయన, దేవాలయ నిర్మాణ పనుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆలయ నిర్మాణం విజయవంతంగా పూర్తయ్యేందుకు తన వంతు సహకారంగా రూ.51 వేల విరాళాన్ని ప్రకటించి అందజేశారు. గ్రామాల్లో ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదాయాలను పరిరక్షించడంలో దేవాలయాలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఆలయ నిర్మాణం పూర్తై భక్తులకు అందుబాటులోకి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగరగడ్డ తండా నాయకులు వశ్య నాయక్, లాలూ నాయక్, ఇతర గ్రామ పెద్దలు, తండా నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## శివన్నగూడెంలో చోరీ.. బంగారు, వెండి ఆభరణాలు, నగదు అపహరణ



మర్రిగూడ, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): మర్రిగూడ మండలం శివన్నగూడెం గ్రామంలో తాళం వేసిన ఇంట్లోకి గుర్తుతెలియని దుండగులు చొరబడి బంగారు, వెండి ఆభరణాలతో పాటు నగదు అపహరించిన ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. గ్రామానికి చెందిన చిలుకూరి యాదయ్య తన భార్య వెంకటమ్మతో కలిసి ఈ నెల 25న హైదరాబాద్‌లో నివసిస్తున్న తన కుమార్తె రజిత ఇంటికి వెళ్లేందుకు ఇంటికి తాళం వేసి బయలుదేరారు. ఇంట్లో ఎవరూ లేరని గమనించిన దుండగులు ఇంటి తాళాలు పగులగొట్టి లోనికి ప్రవేశించినట్లు తెలుస్తోంది.
శుక్రవారం ఉదయం యాదయ్య ఇంటి సమీపంలో నివసించే మంచికంటి రేణుక ఇంటి తలుపుల తాళాలు పగులగొట్టి తెరిచి ఉండటాన్ని గమనించారు. వెంటనే యాదయ్యకు, మర్రిగూడ పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న యాదయ్య కుటుంబ సభ్యులు హుటాహుటిన శివన్నగూడెం చేరుకోగా, మర్రిగూడ ఎస్ఐ బి. రాంబాబు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇంటిని పరిశీలించగా బీరువా తెరిచి ఉండటంతో పాటు అందులోని బట్టలు చిందరవందరగా పడి ఉన్నట్లు గుర్తించారు. బీరువాలో భద్రపరిచిన సుమారు మూడు తులాల బంగారు ఆభరణాలు, 12 తులాల వెండి పట్టీలు, ఇతర వెండి వస్తువులు, రూ.11 వేల నగదును దొంగలు అపహరించినట్లు బాధితుడు చిలుకూరి యాదయ్య పోలీసులకు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు మర్రిగూడ ఎస్ఐ బి. రాంబాబు తెలిపారు. దుండగుల ఆచూకీ కోసం పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

# రాఖీ పండుగ సందర్భంగా కేజీబీవీ విద్యార్థినులతో డీఈఓ రమేష్ కుమార్ ఆత్మీయ కలయిక

- తాడూర్ కేజీబీవీలో ఘనంగా రాఖీ వేడుకలు..
విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన డీఈఓ



కల్వకుర్తి, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): రాఖీ పండుగను పురస్కరించుకుని తాడూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో శుక్రవారం రాఖీ పౌర్ణమి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేజీబీవీ విద్యార్థినులు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) ఏ. రమేష్ కుమార్‌కు రాఖీలు కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థినులు ఆప్యాయంగా రాఖీలు కట్టడంతో డీఈఓ వారిని అభినందించారు. రాఖీ పండుగ ప్రాధాన్యతను వివరించి, సోదరభావం, ఆప్యాయత, పరస్పర గౌరవం, కుటుంబ విలువలను పెంపొందించడంలో ఇటువంటి పండుగలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. విద్యార్థినులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి జీవితంలో మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.
రాఖీ వేడుకల అనంతరం డీఈఓ విద్యార్థినులతో ఆత్మీయంగా ముచ్చటించారు. వారి విద్యాభ్యాసం, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, భోజనం, వసతి తదితర అంశాలపై ఆరా తీశారు. విద్యార్థినులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువుకునేలా అవసరమైన సౌకర్యాలు కల్పించడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.
విద్యార్థినులతో స్నేహపూర్వకంగా మాట్లాడిన డీఈఓ వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. తమ మధ్యకు వచ్చి రాఖీలు కట్టించుకోవడంతో పాటు తమతో కలిసి భోజనం చేయడం పట్ల విద్యార్థినులు ఆనందం వ్యక్తం చేశారు.
రాఖీ వేడుకలకు ప్రత్యేకతను తీసుకొచ్చే విధంగా డీఈఓ రమేష్ కుమార్ విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినుల సాధకబాధకాలను తెలుసుకుని, వారిలో ఆత్మీయత, భరోసా పెంపొందించేలా వ్యవహరించారు.
ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు మంచి విలువలను అలవర్చుకోవాలని సూచించారు. క్రమశిక్షణ, సమయపాలన, పట్టుదలతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని తెలిపారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టేలా విద్యార్థినులు మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. కేజీబీవీలలో చదువుతున్న బాలికలకు నాణ్యమైన విద్యతో పాటు సురక్షితమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థినుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# కల్వకుర్తి ఆర్టీసీ బస్టాండ్‌లో బీజేపీ వినూత్న నిరసన

- స్పెషల్ బస్సుల పేరుతో అదనపు చార్జీల వసూళ్లపై ఆందోళన
- ప్రయాణికులతో రాఖీలు కట్టించుకుని నిరసన తెలిపిన బీజేపీ నాయకులు



కల్వకుర్తి, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): రక్షాబంధన్ పండుగ సందర్భంగా సొంత గ్రామాలకు వెళ్లే ప్రయాణికులపై 'స్పెషల్ బస్సులు' పేరుతో అదనపు చార్జీలు విధించడం అన్యాయమని ఆరోపిస్తూ భారతీయ జనతా పార్టీ కల్వకుర్తి నాయకులు ఆర్టీసీ బస్టాండ్‌లో వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా బీజేపీ, బీజేవైఎం నాయకులు ఆర్టీసీ ప్రయాణికులతో రాఖీలు కట్టించుకుని తమ నిరసనను వ్యక్తం చేశారు. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వం పండుగ సందర్భంగా అదనపు చార్జీల భారాన్ని మోపడం సరికాదని విమర్శించారు. నాయకులు మాట్లాడుతూ, రక్షాబంధన్ పండుగ అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలుస్తుందని, అలాంటి పండుగ వేళ ప్రజలు తమ కుటుంబ సభ్యులను కలిసేందుకు ప్రయాణాలు చేసే సమయంలో అదనపు బస్సు చార్జీలు విధించడం ప్రజలపై ఆర్థిక భారం మోపడమేనని అన్నారు.
పండుగల సందర్భంగా ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనపు బస్సులు నడపడం స్వాగతించదగ్గ చర్యేనని, అయితే 'స్పెషల్ బస్సులు' పేరుతో అధిక చార్జీలు వసూలు చేయడాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.
ప్రజల ప్రయాణ సౌకర్యాలను మెరుగుపరచడమే కాకుండా, సాధారణ చార్జీలతోనే అదనపు బస్సులను నడిపేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ, బీజేవైఎం నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ ప్రయాణికులు పాల్గొన్నారు.

# నంగునూరు మండలంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు



నంగునూరు, ఆగస్టు 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): నంగునూరు మండలంలో రక్షాబంధన్ (రాఖీ పౌర్ణమి) వేడుకలను శుక్రవారం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల ప్రేమ, అనుబంధాలకు ప్రతీకగా నిలిచే ఈ పండుగను మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు ఉత్సాహంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే సోదరీమణులు సంప్రదాయ వస్త్రధారణలో తమ సోదరులకు నుదుటి తిలకం దిద్ది, హారతులు ఇచ్చి రాఖీలు కట్టారు. తమ అన్నదమ్ములు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. సోదరులు సైతం తమ అక్కాచెల్లెళ్లకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇస్తూ, వారికి ప్రత్యేక కానుకలు, నగదు అందజేశారు. రాఖీ పండుగ సందర్భంగా మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని మార్కెట్లు, మిఠాయి దుకాణాలు, రాఖీ స్టాళ్లు కొనుగోలుదారులతో రద్దీగా మారాయి. దూర ప్రాంతాల్లో నివసిస్తున్న సోదరులను కలిసేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో ప్రయాణాలు చేయడంతో బస్సులు, ప్రధాన రహదారులు సందడిగా కనిపించాయి.
మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో కూడా విద్యార్థులు రాఖీలు కట్టుకుని పండుగ విశిష్టతను చాటారు. విద్యార్థులకు రక్షాబంధన్ పండుగ ప్రాముఖ్యత, కుటుంబ బంధాల విలువలను ఉపాధ్యాయులు వివరించారు.
పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు మండల వ్యాప్తంగా భద్రతా చర్యలు చేపట్టి పరిస్థితిని పర్యవేక్షించారు.
ఈ సందర్భంగా మండల ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు ప్రజలకు రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి కుటుంబాల ప్రాధాన్యతను, కుటుంబ బంధాల మాధుర్యాన్ని గుర్తు చేసే పండుగగా రాఖీ పౌర్ణమి నిలుస్తుందని మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# వ్యాధులను వ్యాప్తి చేసే దోమలు ఎన్ని రకాలు, అవి ఏవి.. రక్షణకు ఏం చేయాలి..?



ఇంట్లో లేదా పరిసరాల్లో దోమ కనిపిస్తే అది సాధారణ దోమగానే అనిపిస్తుంది. కానీ అన్ని దోమలు ఒకే రకమైన వ్యాధులను వ్యాప్తి చేయవు. కొన్ని దోమలు డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వైరల్ వ్యాధులకు కారణమవుతుండగా.. మరికొన్ని మలేరియా, జపనీస్ ఎన్‌సెఫలైటిస్ వంటి వ్యాధులను వ్యాప్తి చేస్తాయి. దోమలు ఎప్పుడు కుడతాయి, ఎక్కడ పెరుగుతాయి, వాటి నుంచి మనల్ని మనం ఎలా రక్షించుకోవాలో తెలుసుకోవడం ద్వారా దోమల వల్ల వచ్చే వ్యాధుల ముప్పును గణనీయంగా తగ్గించుకోవచ్చు. ప్రతి సంవత్సరం ఆగస్టు 20న ప్రపంచ దోమల దినోత్సవాన్ని నిర్వహిస్తారు. 1897లో దోమలే మలేరియాను వ్యాప్తి చేస్తాయని నిరూపించిన బ్రిటిష్ వైద్యుడి పరిశోధనను గుర్తుచేసుకునేందుకు ఈ రోజును పాటిస్తారు. ఆ పరిశోధన మలేరియాపై అవగాహనను మార్చడమే కాకుండా.. దోమలు వ్యాధులను వ్యాప్తి చేసే ప్రధాన వాహకాలుగా ఎలా పనిచేస్తాయో అర్థం చేసుకోవడానికి దోహదపడింది. ప్రపంచవ్యాప్తంగా 3,500కు పైగా దోమల జాతులను గుర్తించారు. అయితే వీటిలో కొద్ది జాతులు మాత్రమే మనుషుల్లో వ్యాధులకు కారణమయ్యే వైరస్‌లు, పరాన్నజీవులు లేదా ఇతర వ్యాధికారకాలను వ్యాప్తి చేస్తాయి. భారత్‌లో ప్రజారోగ్య పరంగా ముఖ్యంగా మూడు రకాల దోమల సమూహాలు కీలకంగా ఉన్నాయి. అవి ఏడిస్, అనోఫిలిస్, క్యూలెక్స్. ఇవి వ్యాప్తి చేసే వ్యాధులతోపాటు.. పెరిగే ప్రదేశాలు, మనుషులను కుట్టే సమయాల్లో కూడా తేడాలు ఉంటాయి.

ఏడిస్ ఈజిప్టై దోమలు..

భారత్‌లోని నగర ప్రాంతాల్లో డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధుల వ్యాప్తిలో ఏడిస్ ఈజిప్టై దోమలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. ప్రపంచంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ దోమలు ఎల్లో ఫీవర్, జికా వంటి వ్యాధులను కూడా వ్యాప్తి చేస్తున్నాయి. మనుషులు నివసించే ప్రాంతాల్లో సులభంగా జీవించగలగడం ఏడిస్ దోమలను నియంత్రించడం కష్టతరం చేస్తుంది. ఈ దోమలు పెద్ద మొత్తంలో నీరు అవసరం లేకుండానే చిన్నచిన్న నీటి నిల్వల్లో గుడ్లు పెడతాయి. ఇంటి చుట్టుపక్కల ఉన్న పాత టైర్లు, పూల కుండీలు, కూలర్లు, బకెట్లు, ఇతర నీరు నిల్వ ఉండే వస్తువుల్లో కూడా ఇవి పెరిగే అవకాశం ఉంటుంది. అందుకే ఇంటి పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించడం ఏడిస్ దోమల నియంత్రణలో ముఖ్యమైన చర్యగా చెబుతారు. ఏడిస్ దోమలకు మరో ప్రత్యేకత ఉంది. ఇవి ప్రధానంగా పగటి సమయంలో మనుషులను కుడతాయి. ముఖ్యంగా ఉదయం వేళల్లో, సూర్యాస్తమయం ముందు వీటి కాటు ఎక్కువగా ఉండే అవకాశం ఉంటుంది. అందువల్ల దోమల నుంచి రక్షణ అంటే కేవలం రాత్రి పడుకునే సమయంలో తీసుకునే జాగ్రత్తలకు మాత్రమే పరిమితం కాకూడదు. పగటి సమయంలోనూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ఆడ అనోఫిలిస్ దోమ..డెంగ్యూ ప్రపంచవ్యాప్తంగా ముఖ్యమైన ప్రజారోగ్య సమస్యగా కొనసాగుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా 10 కోట్ల నుంచి 40 కోట్ల వరకు డెంగ్యూ ఇన్ఫెక్షన్లు సంభవించే అవకాశం ఉంది. అయితే వీటిలో చాలా ఇన్ఫెక్షన్లు స్వల్ప లక్షణాలతో లేదా ఎలాంటి లక్షణాలు లేకుండానే ఉంటాయి. మలేరియాతో సంబంధం ఉన్న ప్రధాన దోమల సమూహం అనోఫిలిస్. డెంగ్యూ, చికున్‌గున్యా వైరస్‌ల వల్ల వస్తే.. మలేరియా ప్లాస్మోడియం అనే పరాన్నజీవి వల్ల వస్తుంది. మలేరియా సోకిన ఆడ అనోఫిలిస్ దోమ మనిషిని కుట్టినప్పుడు ఈ పరాన్నజీవి రక్తప్రవాహంలోకి ప్రవేశిస్తుంది. మలేరియా ఉన్న వ్యక్తిని కుట్టినప్పుడు దోమలోకి కూడా పరాన్నజీవి చేరుతుంది. అనంతరం ఆ పరాన్నజీవి దోమలో అభివృద్ధి చెంది.. అదే దోమ మరో వ్యక్తిని కుట్టినప్పుడు వ్యక్తులకు వ్యాపిస్తుంది. భారత్‌లో మలేరియాను వ్యాప్తి చేయగలిగే అనోఫిలిస్ జాతులు అనేకం ఉన్నాయి. వాటిలో అనోఫిలిస్ స్టీఫెన్సీ ముఖ్యమైనది. ఇది పట్టణ ప్రాంతాలకు కూడా అనుకూలంగా ఉంటుందని, నగరాల్లో మలేరియా వ్యాప్తితో సంబంధం ఉంటుందని గుర్తించారు. క్యూలెక్స్ దోమలు..అనోఫిలిస్ దోమలు సాధారణంగా సాయంత్రం నుంచి రాత్రి వరకు ఎక్కువగా కుడతాయి. అందువల్ల మలేరియా వ్యాప్తి ఉన్న ప్రాంతాల్లో రాత్రి సమయంలో దోమతెరలను ఉపయోగించడం వంటి రక్షణ చర్యలకు ప్రాధాన్యం ఉంటుంది. ముఖ్యంగా పురుగుమందుతో శుద్ధి చేసిన దోమతెరలు, ఇంటి లోపల పురుగుమందు పిచికారీ వంటి చర్యలు మలేరియా నియంత్రణలో ఉపయోగపడే ముఖ్యమైన మార్గాలుగా ఉన్నాయి. భారత్‌లో మరో ముఖ్యమైన దోమల సమూహం క్యూలెక్స్. జపనీస్ ఎన్‌సెఫలైటిస్ వ్యాప్తిలో క్యూలెక్స్ దోమలు కీలక పాత్ర పోషిస్తాయి. జపనీస్ ఎన్‌సెఫలైటిస్‌ను కలిగించే వైరస్ మెదడుపై ప్రభావం చూపిస్తుంది. ఈ వైరస్ సోకిన వారిలో చాలా మందికి ఎలాంటి లక్షణాలు కనిపించవు. అయితే కొద్దిమందిలో తీవ్రమైన వ్యాధి, ముఖ్యంగా మెదడు వాపు వంటి సమస్యలు ఏర్పడే అవకాశం ఉంది. దీనివల్ల శాశ్వత నాడీ సంబంధిత సమస్యలు లేదా మరణం సంభవించే ప్రమాదం కూడా ఉంటుంది. క్యూలెక్స్ దోమలు లింఫాటిక్ ఫైలేరియాసిస్ వ్యాప్తిలోనూ కీలకపాత్ర పోషిస్తాయి. ఇది పరాన్నజీవి వల్ల వచ్చే ఇన్ఫెక్షన్. దీర్ఘకాలంలో శరీరంలోని కొన్ని భాగాల్లో తీవ్రమైన వాపు, వైకల్యం వంటి సమస్యలకు దారితీస్తుంది. క్యూలెక్స్ దోమలు సాధారణంగా సాయంత్రం, రాత్రి సమయంలో ఎక్కువగా చురుకుగా ఉంటాయి.అన్ని దోమలకు వ్యాధులు రావు..అయితే ఒక దోమ అంటే ఒకే వ్యాధి అని కచ్చితంగా చెప్పలేం. ఏడిస్ అంటే డెంగ్యూ, అనోఫిలిస్ అంటే మలేరియా, క్యూలెక్స్ అంటే జపనీస్ ఎన్‌సెఫలైటిస్ అని సరళంగా విభజించడం సరైనది కాదు. ఒకే దోమల సమూహంలో అనేక జాతులు ఉంటాయి. ఒక నిర్దిష్ట వ్యాధికారకాన్ని వ్యాప్తి చేసే సామర్థ్యం దోమ జాతి, ప్రాంతం, పర్యావరణ పరిస్థితులు, అలాగే ఆ దోమకు ఆ వ్యాధికారకం సోకిందా లేదా అనే అంశాలపై ఆధారపడి ఉంటుంది. అలాగే దోమ కుట్టిందంటే తప్పనిసరిగా వ్యాధి సోకుతుందని అర్థం కాదు. ఒక నిర్దిష్ట వ్యాధికారకాన్ని వ్యాప్తి చేయగలిగే సామర్థ్యం ఆ దోమకు ఉండాలి. అంతేకాకుండా ఆ దోమ ముందుగా ఆ వ్యాధికారకంతో ఇన్ఫెక్ట్ అయి ఉండాలి. అనేక దోమ జాతులు మనుషులను కుట్టినప్పటికీ.. అవి తీవ్రమైన వ్యాధులను వ్యాప్తి చేయవు. దోమ కుట్టిన ప్రదేశాన్ని చూసి అది ఏ జాతి దోమో గుర్తించడం కూడా సాధ్యం కాదు. దోమ కుట్టిన చోట దురద, ఎర్రబడటం, వాపు లేదా చిన్నగా పైకి లేచిన మచ్చ ఏర్పడతాయి. కానీ ఆ కాటు ఏడిస్ దోమదా, అనోఫిలిస్ దోమదా, క్యూలెక్స్ దోమదా అనే విషయాన్ని చర్మంపై కనిపించే లక్షణాల ఆధారంగా నిర్ధారించలేం. అలాగే ఆ దోమలో వైరస్ లేదా పరాన్నజీవి ఉందా అనే విషయం కూడా కాటు గుర్తుతో చెప్పలేం.లక్షణాలను గమనించాలి..అందుకే దోమ కాటు తర్వాత వచ్చే లక్షణాలు, ఆ ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న వ్యాధుల పరిస్థితి వంటి అంశాలు ఎక్కువగా ఉపయోగపడతాయి. దోమలు ఎక్కువగా ఉన్న ప్రాంతంలో ఉన్న తర్వాత జ్వరం వస్తే.. ముఖ్యంగా తీవ్రమైన తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వైద్య సలహా తీసుకోవాలి.

# ఈ చిన్నారిది లక్కీ హ్యాండ్ - డ్రా తీస్తే తమ కుటుంబానికే వచ్చిన ఇందిరమ్మ ఇంటి టోకెన్

హైదరాబాద్ :హైదరాబాద్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం నిర్మించనున్న ఇందిరమ్మ టవర్స్‌లో ఫ్లాట్ల కేటాయింపునకు నేడు లక్కీడ్రా ప్రక్రియ ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్‌దేవుపల్లి లక్ష్మీగూడలో ఆసక్తికరమైన సన్నివేశం ఎదురైంది. లక్కీ డ్రా టోకెన్‌ను ఓ బాలుడితో తీయించగా ఆ చిన్నోడి కుటుంబాన్నే ఇల్లు వరించడం అందరినీ ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురిచేసింది. దానికి సంబంధించిన వీడియోను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.చాలా అరుదు ఇలాంటి సన్నివేశాలు : పేదల సొంతింటి కల తీర్చాలనే ఈ ప్రభుత్వ సంకల్పానికి, దేవుడి ఆశీస్సులు తోడైనట్టు చిన్నోడు తీసిన లక్కీ డ్రాలో వారి కుటుంబానికే (జరపుల లక్ష్మీ) టోకెన్ రావడం తమ అందరినీ ఆనందానికి, ఆశ్చర్యానికి గురిచేసిందని మంత్రి చేసిన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇలాంటి సందర్భాలు చాలా అరుదు, చిన్న పిల్లలు దేవుళ్లతో సమానమని ఆయన గుర్తుచేశారు. చిన్నారులు స్వచ్ఛమైన మనసు కలిగినవారని ఆ దేవుడి



ఆశీర్వాదం, ప్రభుత్వ సహకారంతో వారి కల నేరవేరుతున్నందున ఆ కుటుంబం సొంతింటిలో జీవితాంతం చల్లగా బతకాలని, ఆ ఆడబిడ్డను ఆశీర్వదించానని మంత్రి వీడియోను షేర్ చేశారు.నాలుగు రోజుల పాటు లక్కీ డ్రా : మరోవైపు, నేటి నుంచి ఈ నెల 31వ తేదీ వరకు హైదరాబాద్ లోని 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సుమారు సుమారు 8 వేల ఫ్లాట్లకు లక్కీడ్రా నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రోజుకు నాలుగు నియోజకవర్గాల చొప్పున ఈ లక్కీ డ్రా ప్రక్రియ కొనసాగుతుందని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో 480 ఫ్లాట్లకు 600 మంది లబ్ధిదారులను లక్కీడ్రా ద్వారా ఎంపిక చేస్తామని, అనంతరం అధికారులు క్షేత్రస్థాయిలో తుది పరిశీలన చేసి వీరిలో ఎవరైనా అనర్హులుగా తేలితే మిగిలిన 120 మందిలోని అర్హులకు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. క్యూర్ పరిధిలో తొలి విడతలో భాగంగా లక్ష ఇళ్ల నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం కృతనిశ్చయంతో ముందుకు సాగుతోందని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. మరో నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్థలాల గుర్తింపు ప్రక్రియ పూర్తయిందని, ఆయా నియోజకవర్గాల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం సెప్టెంబర్ 3వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని వెల్లడించారు.

## హైదరాబాద్ వాసులకు అలర్ట్: ఆ ప్రాంతాల్లో 24 గంటల పాటు నీటి సరఫరా బంద్




హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ (ఎవీఎస్‌బీ) నగరవాసులకు కీలక ప్రకటన విడుదల చేసింది. పైప్‌లైన్ జంక్షన్ పనుల కారణంగా నగరంలోని పలు ప్రాంతాల్లో 24 గంటల పాటు మంచినీటి సరఫరా నిలిచిపోనున్నట్లు వెల్లడించింది.జలమండలి వెల్లడించిన వివరాల ప్రకారం, బండ్లగూడ క్రాస్ రోడ్ వద్ద చేపడుతున్న పైప్‌లైన్ పనుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. శనివారం (ఆగస్టు 29) ఉదయం 10 గంటల నుంచి ఆదివారం (ఆగస్టు 30) ఉదయం 10 గంటల వరకు నీటి సరఫరాను నిలిపివేయనున్నారు. ఆదివారం ఉదయం 10 గంటల తర్వాత సరఫరా పునరుద్ధరిస్తామని అధికారులు స్పష్టం చేశారు.నీటి సరఫరా నిలిచిపోయే ప్రాంతాలలో శాస్త్రిపురం, బండ్లగూడ, శంషాబాద్, మధుబన్, దుర్గా నగర్, సులేమాన్ నగర్, పీడీపీ, గోల్డెన్ హైట్స్, అత్తాపూర్, కిస్మత్‌పూర్, 9 నంబర్, అల్లాబండ, భోజగుట్ట, గంధంగూడ, ప్రసన్న నగర్, జూబ్లీహిల్స్, తట్టిఖానా, గచ్చిబౌలి, మాదాపూర్ ఉన్నాయి.ఈ నేపథ్యంలో, ప్రభావిత ప్రాంతాల ప్రజలు నీటిని ముందుగానే తగినంత నిల్వ చేసుకోవాలని, అంతరాయం సమయంలో పొదుపుగా వాడుకోవాలని జలమండలి అధికారులు విజ్ఞప్తి చేశారు.

## ప్రజల నుంచి వాట్సాప్ ద్వారా దరఖాస్తులు వచ్చినా పరిష్కరించాలి: అధికారులకు మంత్రి జూపల్లి ఆదేశం

హైదరాబాద్ :ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ నెలల తరబడి తిరిగే పరిస్థితి ఉండకూడదని.. వాట్సాప్ లేదా ఈమెయిల్ ద్వారా దరఖాస్తు పంపినా అధికారులు తక్షణమే స్పందించాలని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. పానగల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన ప్రజా సమస్యల సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండున్నర ఏళ్లుగా ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులు, వాటి పరిష్కారంపై అధికారులతో సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజలు తమ రోజువారీ పనుల్లో బిజీగా ఉంటారని, అందుకే పేరు, చిరునామా, ఫోన్ నంబర్‌తో కూడిన రాతపూర్వక ఫిర్యాదును వాట్సాప్ లేదా ఈమె యిల్ ద్వారా సంబంధిత అధికారులకు పంపవచ్చని వెల్లడించారు. అధికారులు ఆ దరఖా స్తులను ప్రింట్ తీసుకుని వెంటనే పరిశీలించాలని ఆదేశించారు. ప్రజలు



ఇచ్చే దరఖాస్తులకు గరిష్ఠంగా వారం రోజుల్లో పరిష్కారం చూపాలని, ముఖ్యంగా విద్యార్థులకు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను రెండు మూడ్రోజుల్లోనే జారీ చేయాలని స్పష్టమైన గడువు విధించారు.అధికారులు తమ పాత పనితీరును మార్చుకోవాలని, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని జూపల్లి సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

# హైదరాబాద్‌లో దొరికిన నకిలీ వైద్యులు

హైదరాబాద్ : వైద్య చికిత్స పేరుతో ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే నకిలీ వైద్యుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ ప్రజలను హెచ్చరించారు. వైద్యం కోసం ఆసుపత్రులకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆసుపత్రి లేదా క్లినిక్‌కు వెళ్లినప్పుడు రిసెప్షన్ వద్ద జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ జారీ చేసిన అధికారిక రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ప్రదర్శించారో లేదో తనిఖీ చేయాలని ఆయన పేర్కొన్నారు. వైద్యుల పేర్లు వారి విద్యార్హతలు, తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ కేటాయించిన రిజిస్ట్రేషన్ నంబర్ తప్పనిసరిగా బోర్డుపై లేదా కనిపించేలా ప్రదర్శించాలని ఆయన నొక్కి చెప్పారు.ఒకవేళ వైద్యుని అర్హతల పట్ల ఏవైనా సందేహాలు ఉంటే, వెంటనే వెబ్‌సైట్‌ను సందర్శించి, అందులోని సెర్చ్ టూల్‌లో వైద్యుని పేరు లేదా రిజిస్ట్రేషన్ నంబర్‌ను నమోదు చేసి వివరాలను సరిచూసుకోవాలని ఆయన సూచించారు. ఒకవేళ వెబ్‌సైట్‌లో వివరాలు కనిపించకపోతే ఆ వ్యక్తిని నకిలీ వైద్యునిగా గుర్తించాలని ఆయన తెలిపారు. ప్రజారోగ్యాన్ని కాపాడటంలో హైదరాబాద్ పోలీసుల నిబద్ధత ను పునరుద్ఘాటిస్తూ, " కార్యక్రమం ద్వారా కల్తీ ఆహారంపై ఇప్పటికే కఠిన చర్యలు తీసుకుంటున్నామని ఆయన గుర్తుచేశారు. నకిలీ వైద్యులపై నిఘా పెంచామని, ఇటీవల అటువంటి 12 మందిని గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకున్నామని ఆయన చెప్పారు.ఎక్కడైనా నకిలీ వైద్యులు ఉన్నట్లు సమాచారం తెలిస్తే, దయచేసి 112 నంబర్‌కు లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తెలియజేయాలని సీపీ సజ్జనార్ తెలిపారు. అమాయకుల ప్రాణాలను కాపాడటంలో సహకరించాలని పేర్కొన్నారు. నకిలీ వైద్యులపై పోలీసుల నిఘా కొనసాగుతూనే ఉంటుందని చెప్పారు.దొరికిన నకిలీ వైద్యులు : హైదరాబాద్?లో కొందరు క్లినిక్ నిర్వాహకులు వైద్యులుగా మొదలై, 'నకిలీ వైద్యులు'గా మారిపోయారు. ఈ నకిలీ వైద్యుల కార్యకలాపాలపై పక్కా సమాచారం అందడంతో హైదరాబాద్ నగర పోలీస్ టాస్క్ ఫోర్స్ రంగంలోకి దిగింది. వారు జూబ్లీ హిల్స్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో ఒకేసారి ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ ప్రత్యేక ఆపరేషన్ లో పోలీసులు 11 మంది నకిలీ వైద్యులను, ఒక మెడికల్ షాపు యజమానిని అరెస్టు చేశారు. మధురానగర్, జూబ్లీ హిల్స్, హిమాయత్‌నగర్, బోరబండ, రామ్‌గోపాల్‌పే ట్, డోమల్‌గూడ, చిల్కలగూడ, ఓయూ క్యాంపస్ పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 11 కేసులు నమోదు చేయడంతో, ఈ మోసగాళ్లు నడుపుతున్న దందా బట్టబయలైంది.నకిలీ వైద్యులతో గాలిలో



కలుస్తున్న ప్రాణాలు : నకిలీ వైద్యుల వల్ల ప్రజల జేబులు ఖాళీ అవుతున్నాయి. అంతేకాదు ప్రాణాలు గాలిలో కూడా కలిసి పోతున్నాయి. సరైన రోగ నిర్ధరణ చేయకుండా ఇష్టానుసారంగా మందులు, ఇంజెక్షన్లు ఇస్తుండటంతో వందలాది మంది రోగులు తీవ్రమైన ఆరోగ్య సమస్యల బారిన పడి ఆసుపత్రుల పాలవుతు న్నారు. ఇటీవల కార్వాన్, ఖమ్మం, రాజేంద్రన గర్, ఆదిలాబాద్, నల్గొండ, జనగామ లాంటి ప్రాంతాల్లో ఇలాంటి ఫేక్ డాక్టర్ల తప్పుడు చికిత్సల వల్ల ఎంతో మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. తాజాగా క్లినిక్‌లలో పోలీసులు సోదాలు నిర్వహించారు. భారీ సంఖ్యలో నకిలీ సర్టిఫికెట్లు, ప్రిస్క్రిప్షన్ ప్యాడ్‌లు, స్టెతస్కోప్‌లు, బీపీ మీటర్లు, గ్లూకోజ్ బాటిళ్లు, ఇంజెక్షన్లు, ఇతర వైద్య పరికరాలను స్వాధీనం చేసుకున్నారు.

# రాఖీ పండుగకు టీజీఎస్‌ఆర్టీసీ ఛార్జీల బాదుడు

హైదరాబాద్ :రాఖీ పండుగ సందర్భంగా టీజీఎస్‌ఆర్టీసీ ఛార్జీల పెంపు ప్రత్యేక బస్సుల్లో సాధారణ ఛార్జీపై 50 శాతం అదనం రాష్ట్రవ్యాప్తంగా 5,000 ప్రత్యేక బస్సు సర్వీసులు 1981 నాటి జీవో ప్రకారమే పెంపు అని అధికారుల వెల్లడి సాధారణ సర్వీసుల్లో ఛార్జీలు యథాతథం రాఖీ పౌర్ణమి వేళ ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినప్పటికీ, టికెట్ ధరలను భారీగా పెంచడంపై సర్వత్రా నిరసనలు వ్యక్తమవుతునా ్నయి. పండుగ పూట తమ స్వగ్రామాలకు వెళ్లే సామాన్య ప్రయాణికులకు ఈ అదనపు ఛార్జీల బాదుడు భారంగా మారింది.రాఖీ పండుగను పురస్కరించుకుని ఆగస్టు 27 నుంచి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా




సుమారు 5,000 ప్రత్యేక బస్సులను నడపాలని టీజీఎస్‌ఆర్టీసీ నిర్ణయిం చింది. అయితే, ఈ బస్సుల్లో సాధారణ ఛార్జీల కంటే 50 శాతం అదనంగా వసూలు చేస్తున్నారు. ఉదాహరణకు, మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) నుంచి జడ్చర్లకు సాధారణ ఛార్జీ రూ. 150 ఉండగా, ప్రత్యేక బస్సుల్లో దానిని రూ. 190కి పెంచారు. అదేవి ధంగా, కరీంనగర్‌కు వెళ్లే సూపర్ డీలక్స్ బస్సు లో సాధారణ టికెట్ ధర రూ. 300 ఉండగా, ప్రస్తుతం రూ. 400 వసూలు చేస్తున్నారు. ఛార్జీల పెంపుపై ముందస్తు సమాచారం లేకపోవడంతో బస్సు ఎక్కిన తర్వాత తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ధరల పెంపుపై ముందే ప్రకటన విడుదల చేస్తే యపడుతున్నా రు. ఈ అంశంపై టీజీఎస్‌ఆర్టీసీ పీఆర్‌వో ప్రస న్న స్పందిస్తూ వివరణ ఇచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హయాంలో 1981లో వెలువడిన ప్రభు త్వ ఉత్తర్వుల (జీవో) ప్రకారం, పండుగ సమ యాల్లో నడిపే ప్రత్యేక బస్సుల్లో సాధారణ ధర కంటే 1.5 రెట్లు అధికంగా వసూలు చేసే వెసు లుబాటు సంస్థకు ఉందని ఆమె స్పష్టం చేశారు.

## బీసీ, ఈబీసీ విద్యార్థులకు గుడ్‌న్యూస్.. విదేశీ చదువులకు తెలంగాణ సర్కార్ సాయం!

హైదరాబాద్ :విదేశాల్లో ఉన్నత విద్య చదవాలనుకునే బీసీ, ఈబీసీ విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 'మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యానిధి' పథకం కింద దరఖాస్తులు ఆహ్వానించింది. ఈ విడతలో 350 మంది విద్యార్థులను ఎంపిక చేయనుంది.ఎ మొత్తం 350 మందిలో 250 మంది బీసీ విద్యార్థులు ఉంటారు. మరో 100 మంది ఈబీసీ విద్యార్థులను ఎంపిక చేస్తారు. సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. అర్హులైన విద్యార్థులు నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.ఈ పథకానికి ఖాస్తు చేసుకునే విద్యార్థులు గ్రాడ్యుయేషన్‌లో కనీసం 60 శాతం మార్కులు సాధించి ఉండాలి. విదేశీ విశ్వవిద్యాలయాల్లో నాణ్యమైన ఉన్నత విద్య అభ్యసించాలనుకునే పేద,



మధ్యతరగతి బీసీ, ఈబీసీ విద్యార్థులకు ఈ పథకం ద్వారా ప్రభుత్వం ఆర్థిక సాయం అందించనుంది.విదేశాల్లో చదువుకోవాలనే విద్యార్థుల కలలను సాకారం చేసేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. అర్హత ఉన్న విద్యార్థులు గడువు ముగిసేలోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు

## అమెరికాలో తెలంగాణ యువతి హత్య: యూపీలో నిందితుడి అరెస్ట్

హైదరాబాద్ :అమెరికాలో హైదరాబాద్ యువతి నిఖిత గొడిశాల (27) హత్య కేసులో కీలక పురోగతి లభించింది. ఈ కేసులో ప్రధాన నిందితుడు అర్జున్ శర్మను తెలంగాణ పోలీసులు ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో అరెస్ట్ చేశారు. నిందితుడిని అమెరికాకు అప్పగించే ప్రక్రియను అధికారులు ఇప్పటికే ప్రారంభించారు.హైదరాబాద్‌లోని లాలాగూడ, విజయపురి కాలనీకి చెందిన నిఖిత, నాలుగేళ్ల క్రితం ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లారు. ఈ ఏడాది జనవరి 2న ఆమె మాజీ రూమ్‌మేట్, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అర్జున్ శర్మ, నిఖిత కనిపించడం లేదంటూ అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఆ వెంటనే అతను భారత్‌కు తిరిగి వచ్చాడు.అర్జున్ ఫిర్యాదు చేసిన మరుసటి రోజే (జనవరి 3న) అతని అపార్ట్‌మెంట్‌లో నిఖిత మృతదేహాన్ని పోలీసులు గుర్తించారు. ఆమె శరీరంపై కత్తిపోట్లు ఉండటమే కాకుండా, మృతదేహం అప్పటికే కుళ్లిపోయిన స్థితిలో ఉంది. గతేడాది డిసెంబర్ 31వ తేదీనే ఆమె హత్యకు గురై ఉండవచ్చని దర్యాప్తు అధికారులు అనుమానిస్తున్నారు.నిఖిత తండ్రి ఆనంద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన హైదరాబాద్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు.



తన కుమార్తె వద్ద అర్జున్ అప్పు తీసుకున్నాడని, ఆ డబ్బును తిరిగి అడిగినందుకే ఆమెను హత్య చేశాడని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలోనే సాంకేతిక ఆధారాల సాయంతో అర్జున్ ఆచూకీని ఆగ్రాలో గుర్తించిన తెలంగాణ పోలీసులు, అతడిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం నిందితుడిని ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టులో హాజరుపరిచారు. అమెరికా అధికారుల అభ్యర్థన మేరకు నిందితుడిని దేశానికి అప్పగించే ప్రక్రియ కొనసాగుతోంది.

# 'మీ పేర్లు మేం చదవలేం' : చాయ్ తాగి - బిస్కెట్ తిని సాదాసీదాగా వెళ్లిపోయారు 'సర్

హైదరాబాద్ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ల ముసాయిదా జాబితాపై గురువారం జరిగిన గ్రామ సభలు సాదాసీదాగా ముగిశాయి. ప్రధానంగా హైదరాబాద్ నగరంలో మొక్కుబడిగా సమావేశాలు నిర్వహించారు. ఎన్నికల సంఘం ఓటర్ల పేర్లను చదివి వినిపించాలని ఆదేశించినా కానీ ఏ ఒక్క పోలింగ్ కేంద్రంలోనూ అధికారులు ఓటరు జాబితా చదవ లేదు. అంతేకాదు కొన్ని సభల్లో ఫారాలను సైతం తీసుకుని రాలేదు. ఫొటోలు దిగి, చాయ్ తాగి, బిస్కెట్లు తిని వెళ్లిపోయారని పలు వురు ఆరోపిస్తున్నారు.20 పోలింగ్ కేంద్రాలను కలిపి ఒకేచోట : రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 36,353 పోలింగ్ కేంద్రాల పరిధిలో సభలను నిర్వహించారు. ఈ సమావేశాల్లో కొన్ని ప్రాంతాల్లో 6, 7, 8 ఫారాలను అసలు తీసుకురాలేదు. కొన్ని ప్రాంతాల్లో ఓటరు నమోదు, సవరణ పత్రాలనూ పంపిణీ చేసినప్పటికీ వాటి గురించి వివరించలేదు. నిరక్షరాస్యులు, ఓటరు జాబితాలో పేరు చూసుకోవడం తెలియని వారిని ఉద్దేశించి కేంద్ర ఎన్నికల సంఘం వార్డు సభల నిర్వహణకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చింది. అయితే సమావేశంలో పాల్గొన్న అధికారులు ఓటర్లతో మీ పేర్లు మేము చదవలేం, జాబితాలో మీ పేరును మీరే చూసుకోండని సమాధానమిచ్చారు. ఈ సమస్యకు అసలు కారణం 20 పోలింగ్? కేంద్రాలకు ఒకేచోట సమావేశం నిర్వహించటమేనని అంట ున్నారు.సంజాబితాలో ఓటర్ల చిక్కులు : ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో పలుచోట్ల వలస కార్మికుల ఓట్లను ఏఎస్‌డీడీ జాబితా కింద



తొలగించారు. వాటికి సంబంధించిన వివరాలను ఈ సమావేశంలో వెల్లడించారు. ఇక గ్రేటర్ హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓ వార్డు సభలో సమస్యలు ఎదురయ్యాయి. సుమారు 80 మంది ఓటర్లకు అన్-మ్యాపింగ్ కింద నోటీసులు వచ్చాయి. 'మేము ఎస్ఐఆర్-2002 వివరాలనే అందులో నమోదు చేశాం. యాప్‌లో సరిగా అప్‌లోడ్ చేయకపోవడం వల్లే మాకు నోటీసులు అందాయి' అని బాధితులు మొర పెట్టుకుంటున్నారు.పాతబస్తీలో మరీ దారుణం : గ్రేటర్? హైదరాబాద్?లోని మూడు జిల్లాల్లో 10 వేల కేంద్రాలు ఉన్నాయి. కానీ 500 ప్రాంతాల్లోనే సమావేశాలు జరిగాయి. ఆ సమావేశాలు కూడా రెండు, మూడు గంటలు మాత్రమే కొనసాగాయి. ఓటర్లకు ఫారాలు సరిగ్గా పంపిణీ చేయకుండా శుక్ర, శనివారాల నుంచి నోటీసులపై విచారణ ప్రారంభిస్తుండటం అధికారుల నిర్లక్ష్య వైఖరికి అద్దం పడుతోంది. హైదరాబాద్?లోని పాత బస్తీలో మాత్రం మరీ దారుణ పరిస్థితి ఏర్పడింది. అక్కడ నోటీసుల పంపిణీ మూడంకెలకు మించలేదు. ఈఆర్వోకు చూపించాల్సిన 12 ధ్రువపత్రాలు ఇవే : ఒకవేళ మీకు సర్? నోటీసులు వచ్చినట్లయితే ధ్రువీకరణ కోసం కింది 12 పత్రాల్లో ఏదైనా ఒకదాన్ని చూపించాలి.1) 01-07-1987 ముందు ప్రభుత్వ సంస్థలు, బ్యాంకులు, తపాలా కార్యాలయా లు, ఎల్ఐసీ, స్థానిక సంస్థలు జారీ చేసిన గుర్తింపు పత్రాలు2) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పీఎస్‌యూ ఉద్యోగులు లేదా పెన్షనర్లకు జారీ చేసిన గుర్తింపు కార్డు లేదా పెన్షన్ చెల్లింపు ఉత్తర్వులు(పీపీవో)3) విదేశాంగ శాఖ జారీ చేసిన పాస్‌పోర్టు4) ప్రభుత్వం నిర్దేశించిన అధికారితో జారీ చేసిన బర్త్ సర్టిఫికెట్5) అటవీ హక్కుల ధ్రువీకరణ పత్రం6) క్యాస్ట్ సర్టిఫికెట్7) గుర్తింపు పొందిన బోర్డులు, విశ్వవిద్యాలయాలు జారీ చేసిన మెట్రిక్యులేషన్ (ఎస్?ఎస్?సీ) లేదా ఇతర విద్యార్హత పత్రాలు8) సంబంధిత అధికారి జారీ చేసిన శాశ్వత నివాస ధ్రువీకరణ 9) రాష్ట్ర ప్రభుత్వం లేదా స్థానిక సంస్థలు జారీ చేసిన కుటుంబ రిజిస్టర్ పత్రం10) ఆధార్ కార్డు (కమిషన్ నిర్దేశించిన నిబంధన లు వర్తిస్తాయి)11) ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా భూమి, ఇంటి కేటాయింపు ధ్రువీకరణ పత్రం12) జాతీయ పౌర పట్టిక (ఎన్ఆర్సీ) (అమలులో ఉంటే)

## పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ సమస్యలను పరిష్కరిస్తాం



**రాజమహేంద్రవరం, ఆగస్టు 28 :** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం అభివృద్ధికి కృషి చేస్తామని బీజేపీ రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరివ్యాఖ్యానించారు. ఈ విశ్వవిద్యాలయంలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని మాటిచ్చారు. ఈ విశ్వవిద్యాలయం 30 ఎకరాల విస్తీర్ణంలో ఉందని వెల్లడించారు. రాజమండ్రి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో రూ.75 లక్షల వ్యయంతో చేపట్టనున్న రోడ్ల పనులకు (శుక్రవారం) శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, వైస్ చాన్సలర్ మునిరత్నం నాయుడు పాల్గొన్నారు. ఏపీ విభజన వల్ల పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయానికి అన్యాయం జరిగిందని తెలుగుదేశం పార్టీ రాజహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి తెలిపారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో ఈ విశ్వవిద్యాలయం తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని విమర్శించారు. ఈ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేయాల్సిన అంశంపై అసెంబ్లీలో ప్రస్తావించామని చెప్పారు. తమ ప్రభుత్వం విశ్వవిద్యాలయం అభివృద్ధికి రూ.20 కోట్లు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు.

# గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన నాగబాబు

**మంగళగిరి:** మంగళగిరిలోని అరణ్యభవన్ లో బాధ్యతలు స్వీకరించిన నాగబాబుకేబినెట్ హోదాతో గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ పదవిబాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న నాగబాబు అర్ధాంగి పద్మజఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా ప్రముఖ నటుడు, జనసేన ఎమ్మెల్సీ నాగబాబు బాధ్యతలను స్వీకరించారు. మంగళగిరిలోని అరణ్యభవన్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తన భార్య పద్మజతో కలిసి పాల్గొన్న ఆయన... వేదపండితుల మంత్రోచ్చారణలు, ప్రత్యేక పూజల నడుమ పదవీ బాధ్యతలు చేపట్టారు. అనంతరం వేదపండితులు ఆయనకు వేదాశీర్వచనం అందించారు. రాష్ట్ర పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఏపీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న 'ఏపీ గ్రీన్' ప్రాజెక్టును ముందుకు నడిపేందుకు నాగబాబుకు ఈ కీలక



బాధ్యతలను అప్పగించారు. 2047 నాటికి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో అటవీ, పచ్చదనం శాతాన్ని ఏకంగా 50 శాతానికి పెంచాలనే భారీ లక్ష్యంతో ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌ను వేగవంతం చేసేందుకు గాను నాగబాబుకు కేబినెట్ హోదా హోదాతో కూడిన బాధ్యతలను అప్పగించింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం నాగబాబును పలువురు ఐఏఎస్ అధికారులు, అటవీ శాఖ సీనియర్ అధికారులు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు మర్యాదపూర్వకంగా కలిశారు. పీసీసీఎఫ్ చలపతిరావు, పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజలతో పాటు ఇతర ప్రభుత్వ సలహాదారులు, ప్రముఖులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

# ఒంగోలు తాగునీటి కష్టాలకు చెక్.. రంగరాయుడు చెరువు వద్ద కొత్త ప్రాజెక్టు

ఒంగోలు నగరానికి 24 గంటల తాగునీటి సరఫరాకు శ్రీకారంఅమృత్ 2.0 ప్రాజెక్టును ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్‌రూ.424.42 కోట్ల అంచనా వ్యయంతో పథకం అమలు51 వేలకు పైగా ఇళ్లకు కొత్తగా కనెక్షన్లు.. 605 కి.మీ. పైప్‌లైన్‌ప్రకాశం జిల్లా ఒంగోలు నగర ప్రజల దశాబ్దాల తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. నగరానికి 24 గంటల పాటు నిరంతరాయంగా తాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన అమృత్ 2.0 ప్రాజెక్టుకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శ్రీకారం చుట్టారు. రంగరాయుడు చెరువు వద్ద రూ.424.42 కోట్ల వ్యయంతో నిర్మించనున్న ఈ పథకానికి ఆయన నేడు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ఒంగోలు నగరంలోని 35 డిస్ట్రిబ్యూషన్ జోన్లను పునర్వ్యవస్థీకరిస్తారు. మొత్తం 605.30



కిలోమీటర్ల పొడవున కొత్త పైప్‌లైన్ నెట్‌వర్క్‌ను నిర్మించి, 51,340 గృహాలకు నేరుగా సర్వీస్ కనెక్షన్లు ఇవ్వనున్నారు. దీని ద్వారా నగరంలోని ప్రతి ఇంటికీ నాణ్యమైన తాగునీరు అందనుంది. పెరుగుతున్న నగర జనాభా అవసరాలకు అనుగుణంగా ఈ ఆధునిక వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, నాణ్యమైన తాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కేవలం నిర్ణీత సమయాల్లో కాకుండా 24 గంటలూ నీటిని అందుబాటులో ఉంచడమే ఈ ప్రాజెక్ట్ ఉద్దేశమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మె ల్యేలు దామచర్ల జనార్ధన్ రావు, విజయ్ కుమార్, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు, టీడీపీ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏపీకి భారీ ప్రాజెక్ట్.. మూడో అతిపెద్ద డిజిటల్ ల్యాండింగ్ హబ్‌గా అవతరణ

**అమరావతి, ఆగస్టు 28:** ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ డిజిటల్ ప్రాజెక్ట్ దక్కింది. ముంబై, చెన్నై తర్వాత దేశంలో మూడో అతిపెద్ద డిజిటల్ ల్యాండింగ్ హబ్‌గా ఏపీ అవతరించనుంది. సముద్రగర్భ ఇంటర్నెట్ కేబుల్స్ నిర్మాణంలో గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాలు భాగస్వామ్యం కానున్నాయి. విశాఖపట్నం కేంద్రంగా గూగుల్ కేబుల్ ల్యాండింగ్ స్టేషన్‌తో పాటు ూ× ఫెసిలిటీ అందుబాటులోకి రానుంది. మైక్రోసాఫ్ట్, లైట్‌స్టార్మ్, సింగ్‌టెల్ భాగస్వామ్యంతో సుమారు 3,600 కిలోమీటర్ల పొడవైన ×-2ూజూ సముద్రగర్భ కేబుల్ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు. ఈ కేబుల్ ద్వారా విశాఖపట్నానికి సింగపూర్, ఆగ్నేయాసియా ప్రాంతాలతో నేరుగా కనెక్టివిటీ ఏర్పడనుంది. 2029 ఆఖరు నాటికి మైక్రోసాఫ్ట్-లైట్‌స్టార్మ్ సముద్రగర్భ ఇంటర్నెట్ కేబుల్ నెట్‌వర్క్ అందుబాటులోకి రానుంది. మచిలీపట్నం--హైదరాబాద్--ముంబై, చెన్నై--హైదరాబాద్--ముంబై మార్గాల్లో కొత్త అంతర్గత డిజిటల్ ఫైబర్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయనున్నారు. దీంతో విశాఖపట్నం అంతర్జాతీయ డిజిటల్ గేట్‌వేగా మారే అవకాశం ఉంది. విశాఖపట్నం కేంద్రంగా గూగుల్ 'అమెరికా--ఇండియా కనెక్ట్' సబ్‌సీ కేబుల్‌ను ఏర్పాటు చేయనుంది. విశాఖ గూగుల్ సెంటర్‌లో పవర్-హంగ్రీక్లౌడ్ సేవలకే మొగ్గు చూపనున్నట్లు తెలుస్తోంది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా విశాఖ ఫెసిలిటీలో పునరుత్పాదక విద్యుత్, ఎయిర్ కూలింగ్ టెక్నాలజీలను గూగుల్ ఉపయోగించుకునే అవకాశం ఉంది. పశ్చిమాసియాలో కొనసాగుతున్న రాజకీయ అశాంతి నేపథ్యంలో సురక్షిత డిజిటల్ కారిడార్‌గా భారత తూర్పు తీరం రూపుదిద్దుకోనుంది.


## డంపింగ్ యార్డ్ రహిత మున్సిపాలిటీలుగా ఏపీని మారుస్తాం



**అమరావతి, ఆగస్టు 28 :** డంపింగ్ యార్డ్ రహిత మున్సిపాలిటీలుగా ఏపీని మారుస్తామని మంత్రి నారాయణ) వ్యాఖ్యానించారు. లెగసీ వేస్ట్ తొలగింపు, ఫ్రెష్ వేస్ట్ ప్లాంట్‌ల ఏర్పాటు పనులపై మంత్రి నారాయణ (శుక్రవారం) సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ సునీల్ కుమార్ రెడ్డి, కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడారు. జగన్ రెడ్డి హయాంలో వదిలి వెళ్లిన 150 లక్షల టన్నుల లెగసీ వేస్ట్‌ను పూర్తిగా తొలగిస్తున్నామని మంత్రి చెప్పుకొచ్చారు. భూమిపైన ఉన్న వేస్ట్‌ను ఇప్పటికే పూర్తిగా తొలగించామని తెలిపారు. భూమి లోపల ఉన్న చెత్తను కూడా అక్టోబర్ 2వ తేదీ నాటికి పూర్తిగా తొలగించాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా ఏర్పాటు చేస్తున్న 6 వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌ల ద్వారా ఏ రోజు చెత్తను అదే రోజు పూర్తిగా విద్యుత్‌గా మారుస్తామని మంత్రి వెల్లడించారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి మొత్తం చెత్తను ప్లాంట్‌లకు తరలించాలని మంత్రి నారాయణ దిశానిర్దేశం చేశారు.

# వెలిగొండ నిర్వాసితులకు గుడ్‌న్యూస్.. కటాఫ్ డేట్ దాటినా యువతకు రూ.2 లక్షల సాయం

**మార్కాపురం, ఆగస్టు 28:** వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి కూటమి ప్రజా ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుంది. కటాఫ్ డేట్ ముగిసినా అర్హులైన 18 ఏళ్లు నిండిన యువతకు ఆర్థిక సాయం అందించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నారు. రూ.169 కోట్లను ఆర్థిక సాయంగా అందించనున్నారు. గెజిట్ సహా, సోషియో ఎకనామిక్ సర్వేలో నమోదు కాని, అర్హులైన వారందరికీ న్యాయం చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. అవార్డు పాస్ కాని యువతకు కూడా ఆర్థిక సాయం అందేలా చూడాలని సూచనలు చేశారు. ఆధునిక దేవాలయాలైన ప్రాజెక్టుల వద్ద భూములు, ఆస్తులు కోల్పోయిన వారందరికీ సాయం అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ క్రమంలో మొత్తం 1800 గ్రీవెన్సులు, పిటిషన్లను పరిశీలించి వారికి న్యాయం చేసేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 2019 కటాఫ్ డేట్ నుంచి 2026




వరకూ 18 ఏళ్లు నిండిన యువతకు కూడా రూ.2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందించనుంది. నిర్వాసితులకు చెల్లించిన పరిహారానికి అదనంగా రూ.169 కోట్ల సాయంగా అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అవార్డులో లేని నిర్వాసితుల్ని గుర్తించి వారికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని స్పష్టం చేశారు. ఇప్పటికే 7027 మంది నిర్వాసిత కుటుంబాలకు రూ.905 కోట్ల ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీని సర్కార్ అందించిన విషయం తెలిసిందే. 2019 కటాఫ్ డేట్ తర్వాత 18 ఏళ్ల నిండిన వారికి ఆర్థిక సాయం అందించేలా సీఎం చంద్రబాబు మానవతా దృక్పథంతో వ్యవహరించారు. నిర్వాసితులకు నెల రోజులకు సరిపడా రేషన్ కిట్‌ను కూడా ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. ప్రతి ఒక్కరికీ ఆర్థిక సాయం: మంత్రి నిమ్మలఏ ప్రాజెక్టులోనూ ఇవ్వనంత భరోసా వెలిగొండ ప్రాజెక్టు నిర్వాసితులకు ఇవ్వాలని సీఎం ఆదేశించారని మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. మార్కాపురం కలెక్టరేట్ వద్ద మీడియాతో మాట్లాడుతూ.. అర్హుల జాబితాలో చేర్చాలని ప్రభుత్వానికి 1800 గ్రీవెన్సులు వచ్చాయని, వాటిని పూర్తిగా తనిఖీ చేసిన తర్వాత ఆర్థిక సాయం చేస్తామని చెప్పారు. నేటి నుంచే అర్హులైన ప్రతి ఒక్కరికీ ఆర్థికసాయం అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. ఆగస్టు 31న వెలిగొండ ప్రాజెక్టుకు నీళ్లు ఇవ్వటంతో పాటు చివరి నిర్వాసితుడికి న్యాయం చేసేంత వరకూ ప్రక్రియ కొనసాగిస్తామని అన్నారు. నిర్వాసితులకు ఎక్కడా అన్యాయం జరిగిందన్న మాట లేకుండా చూస్తామని మంత్రి వెల్లడించారు. నిర్వాసిత కాలనీల్లోనూ మౌలిక సదుపాయాలను పూర్తి చేసి వారికి న్యాయం చేస్తామన్నారు. గత పాలకులు వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కాకుండానే డ్రామాలు ఆడారని విమర్శించారు. సూపర్ ఎల్ నినో పరిస్థితుల్లోనూ సమర్థంగా నీటి నిర్వహణ చేపట్టి డెల్టాలో పంటలకు నీరిస్తున్నామని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా

**అమరావతి, ఆగస్టు 28 :** బాధ్యతలు స్వీకరించిన నాగబాబు రాష్ట్రంలో పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే లక్ష్యమన్న పవన్ ఈ భారీ ప్రాజెక్టును నాగబాబు సమర్థవంతంగా ముందుకు తీసుకెళతారని వ్యాఖ్యఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్‌గా జనసేన ఎమ్మెల్సీ నాగబాబు కేబినెట్ హోదాతో బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా నాగబాబుకు ఆయన సోదరుడు, రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పచ్చదనంతో కళకళలాడే ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించాలనే ఆశయంతో కూటమి ప్రభుత్వం ఈ ప్రత్యేక నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసిందని, ప్రకృతిపై ఎంతో ప్రేమ ఉన్న నాగబాబు ఈ బృహత్తర బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 2047 నాటికి రాష్ట్ర భౌగోళిక విస్తీర్ణంలో పచ్చదనాన్ని ఏకంగా 50 శాతానికి పెంచడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ భారీ ప్రాజెక్టును నాగబాబు ముందుకు తీసుకెళతారని పవన్ పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణను కేవలం



ఒక ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ఒక ప్రజా ఉద్యమంగా మలిచే బాధ్యతలో ఆయన పూర్తి విజయం సాధించాలని ఆకాంక్షించారు. మరోవైపు, నాగబాబుకు కేబినెట్ హోదా కల్పిస్తూ ఏపీ గ్రీన్ కమిటీ ఛైర్మన్‌గా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకి, అందుకు మద్దతు తెలిపిన కూటమి భాగస్వామ్య పక్షాల నాయకులకు పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. డిప్యూటీ సీఎం ఆదేశాలతో బాలాజీ యాక్షన్ బిల్డ్‌వెల్ పరిశ్రమలో కాలుష్య నియంత్రణ మండలి(ృజదీ) అధికారులు తనిఖీలు చేపట్టారు. పరిశ్రమలో యంత్రాల ట్రయల్ రన్ సమయంలో కాలుష్య వాయువులు విడుదలవుతున్నట్లు గుర్తించారు. బాయిలర్‌లో కలప వ్యర్థాలను ఇంధనంగా వినియోగిస్తున్నట్లు పీసీబీ అధికారులు గుర్తించారు. ఎమర్జెన్సీ వెంట్ల ద్వారా =ఁ= కాలనీ, కృష్ణంపాలెం వైపు కాలుష్య వాయువులు వ్యాప్తిస్తున్నట్లు తెలిపారు. బాయిలర్ చిమ్నీకి మల్టీ సైక్లోన్ డస్ట్ కలెక్టర్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. నిబంధనల ప్రకారం తగిన ఎత్తులో చిమ్నీ ఏర్పాటు చేసి శుద్ధి చేసిన ఉద్గారాలు విడుదల చేయాలని సూచించారు. కాలుష్య నియంత్రణ పరికరాలు పూర్తిగా ఏర్పాటు చేసే వరకు పరిశ్రమ చేయాలని, కాలుష్య నియంత్రణ చర్యలు పూర్తయ్యాకే కమిషనింగ్ ప్రక్రియ కొనసాగించాలని పీసీబీ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. అయితే, చిమ్నీ ఏర్పాటు కోసం పరిశ్రమ యాజమాన్యం 20 రోజుల గడువు కోరింది. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా కాలుష్య నియంత్రణ చర్యలు చేపట్టిన అనంతరం కమిషనింగ్ ప్రక్రియను ప్రారంభించేందుకు పీసీబీ అధికారులు అనుమతి ఇచ్చారు

## జర్నలిస్టు అవార్డుల పేర్లు మార్పు

**అమరావతి, ఆగస్టు:** జర్నలిస్టులకు ఇచ్చే అవార్డుల పేర్లపై అభ్యంతరాలు వ్యక్తం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం వాటి పేర్లు మారుస్తూ గురువారం ఉత్తర్వులు జారీచేసింది. 'బి.నాగేశ్వరరావు ఉత్తమ జర్నలిస్టు అవార్డు'ను 'కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు ఉత్తమ జర్నలిస్టు అవార్డు'గా మార్చింది. 'ఎం.ఎ.రహీం ఉత్తమ ఫొటోగ్రాఫర్ అవార్డు'ను 'కొక్కు అహోబలరావు ఉత్తమ ఫొటో జర్నలిస్టు అవార్డు'గా సవరించింది. 'ఖాసా సుబ్బారావు, ఎం.నర్సింగరావు, షోయబుల్లా ఖాన్ ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు'లను 'ఖాసా సుబ్బారావు, ముట్నూరి కృష్ణారావు, మద్దుకూరి చంద్రశేఖరరావు ఉత్తమ గ్రామీణ జర్నలిస్టు అవార్డు'లుగా మార్చింది. 'ఉత్తమ మహిళా జర్నలిస్టు అవార్డు'ను 'సావిత్రిబాయి పూలే ఉత్తమ మహిళా జర్నలిస్టు అవార్డు'గా మార్చింది. 'ఉత్తమ ఉర్దూ జర్నలిస్టు అవార్డు'ను 'అబ్దుల్ కలాం ఆజాద్ ఉత్తమ ఉర్దూ జర్నలిస్టు అవార్డు'గా సవరించింది.

# నేపాల్ వరదలపై 'డ్రామా' వ్యాఖ్యలు

**నేపాల్:** నేపాల్‌లో సంభవించిన భారీ వరదలపై తాను చేసిన సోషల్ మీడియా పోస్టులో 'డ్రామా' అనే పదాన్ని ఉపయోగించడంపై వచ్చిన విమర్శలకు కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ వివరణ ఇచ్చారు. ఆ పదానికి కేవలం 'నాటకం' అనే అర్థం మాత్రమే లేదని, "తీవ్రంగా ఘర్షణ పడే శక్తులతో కూడిన ఒక స్థితి, పరిస్థితి లేదా సంఘటనల పరంపర" అనే అర్థం కూడా ఉందని తెలిపారు. తాను ఆ ఉద్దేశంతోనే ఆ పదాన్ని ఉపయోగించినట్లు చెప్పారు. అయితే ఆ పదాన్ని ఇతరులు సులభంగా తప్పుగా అర్థం చేసుకునే అవకాశం ఉన్నందున దాన్ని ఎంచుకున్నందుకు చింతిస్తున్నానని స్పష్టం చేశారు. 'డ్రామా'పై ఎందుకంత వివాదం నేపాల్‌లోని ఆకస్మిక వరదలపై గురువారం 'ఎక్స్' వేదికగా శశి థరూర్ స్పందించారు. "కొండల్లో జరిగిన 'డ్రామా' వల్ల ఇంతటి భారీ నష్టం వాటిల్లిందనే విషయం తెలియకుండానే, నిన్న కాఠ్?మాండూకు బయలుదేరాను" అని ఆయన పోస్టు చేశారు. ఈ వ్యాఖ్యే సోషల్ మీడియాలో తీవ్ర చర్చకు దారితీసింది. ప్రకృతి



విపత్తును 'డ్రామా'గా అభివర్ణించడం సరికాదని పలువురు నెటిజన్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇంతటి విషాద ఘటనపై స్పందించేటప్పుడు మరింత సున్నితమైన పదాలను ఉపయోగించాల్సిందని సూచించారు. తన వ్యాఖ్యపై విమర్శలు పెరగడంతో శశి థరూర్ శుక్రవారం మరో పోస్టు ద్వారా వివరణ ఇచ్చారు."నేపాల్ నుంచి నేను చేసిన మొదటి ట్వీట్‌లో 'డ్రామా' అనే పదాన్ని వాడటంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వారికి ఒక విషయం చెప్పాలి. ఆ పదానికి కేవలం నాటకానికి సంబంధించిన అర్థం మాత్రమే లేదు. 'తీవ్రంగా ఘర్షణ పడే శక్తులతో కూడిన ఒక స్థితి, పరిస్థితి లేదా సంఘటనల పరంపర' అని కూడా దానికి నిర్వచనం ఉంది."– శశి థరూర్, కాంగ్రెస్ ఎంఎపదం ఎంపికలో దోషంతాను ఆ పదాన్ని ఇదే అర్థంలో ఉపయోగించినట్లు శశి థరూర్ స్పష్టం చేశారు. అయితే, తన ఉద్దేశాన్ని వేరే విధంగా అర్థం చేసుకునే అవకాశం ఉందని అంగీకరి ంచారు. "నేను ఆ ఉద్దేశంతోనే ఆ పదాన్ని వాడాను. కానీ. కాగా నేపాల్ వరదలపై తన ఉత్తర నేపాల్‌లోని రసువా జిల్లాలో తీవ్రమైన ఆకస్మిక వరద సంభవించిందని చెప్పారు. రసువా జిల్లాలో తీవ్రమైన ఆకస్మిక వరద భోటే కోషి, త్రిశూలి నదుల వెంట భారీ విధ్వంసం చోటుచేసుకుందని తెలిపారు. గ్లోబల్ వార్మింగ్ లేదా టిబెట్‌లో సంభవించిన భూకంపం కారణ ంగా హిమానీనదంలోని భారీ భాగం విడిపోయి దిగువ లోయలో పడిపోయి ఉండొచ్చని నిపుణులు భావిస్తున్నారని పేర్కొన్నారు. కాఠ్మాండూకు చేరుకున్న తర్వాతేతాను నేపాల్ చేరుకున్న తర్వాతే అక్కడ జరిగిన ప్రాణనష్టం తీవ్రత గురించి పూర్తిగా తెలుసుకున్నట్లు థరూర్ తెలిపారు. సుమారు "2,000 మందికిపైగా ప్రజలు గల్లంతైనట్లు" తనకు తెలిసిందన్నారు. ఉధృతంగా ప్రవహించిన వరద నీరు కనీసం 19 మోకాగా నేపాల్ వరదలపై తన అసలు పోస్టులో టూరు వాహనాలు ప్రయాణించే వంతెనలను ధ్వంసం చేసిందని చెప్పారు. నేపాల్‌కు భారత ప్రభుత్వం తక్షణ సాయం అందిస్తామని ప్రకటించడాన్ని తాను పూర్తిగా సమర్థిస్తున్నట్లు శశి థరూర్ తెలిపారు. బాధితులకు, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వరదల్లో పెద్ద సంఖ్యలో భారతీయ పర్యాటకులు కూడా చిక్కుకున్నారని, వారిలో కైలాష్– మానసరోవర్ యాత్రకు వెళ్లిన వారూ ఉన్నారని పేర్కొన్నారు. గల్లంతైన వారంతా సురక్షితంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.

## 28 ఏండ్ల నాటి కశ్మీరీ పండిట్ల ఊచకోత కేసుపై విచారణ పునఃప్రారంభం

**కశ్మీర్** లోయలో ఉగ్రవాదం తీవ్రంగా ఉన్నప్పుడు జరిగిన చారిత్రక నేరాలకు సంబంధించిన కేసులు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని తిరిగి విచారణ చేసేందుకు చేపట్టిన కార్యక్రమంలో భాగంగా కశ్మీరీ పండిట్ల ఊచకోత కేసుపై కూడా దృష్టిపెట్టింది స్టేట్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ . ఈ కేసుకు సంబంధించిన సాక్ష్యాలను పరిశీలించి అనుమానితులను విచారిస్తూ ఆధారాలను సేకరిస్తుంది ఎస్ఐఏ. అంతేకాదు ఇతర ప్రముఖ హత్య కేసులపై కూడా తిరిగి విచారణ చేపడుతుంది ఎస్ఐఏ. ఈ కేసుల విచారణ నిమిత్తం ఎస్ఐఏ బృందం ఇటీవల పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి సోదాలు చేపట్టింది. 23 మంది పండిట్ల ఊచకోత1998, జనవరి 25న గందర్బల్ జిల్లాలోని వంధామా గ్రామంలో కశ్మీరీ పండిట్ కుటుంబాల ఇళ్లలోకి ఉగ్రవాదులు ఆయుధాలతో చొరబడ్డారు. తొమ్మిది మంది మహిళలు, నలుగు పిల్లలతో సహా మొత్తం 23 మందిని కాల్చి చంపారు. ఈ ఘటన రంజాన్ నెలలోని పవిత్ర రోజుల్లో ఒకటైన షబ్ ఎ ఖద్ర్ రాత్రి, గణతంత్ర దినోత్సవానికి ఒకరోజుముందు జరిగింది. ఈ కేసు సుమారు మూడు దశాబ్దాలుగా పెండింగ్‌లోనే ఉంది. అదేవిధంగా



ఉగ్రవాదులు 1989, సెప్టెంబర్‌లో అప్పటి జమ్మూ కశ్మీర్ బీజేపీ ఉపాధ్యక్షుడు అయిన కశ్మీరీ పండిట్ టీకా లాల్ టప్లూను కాల్చిచంపారు. జమ్మూ కశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్ (జేకేఎల్ఎఫ్) ఉగ్రవాది మక్బూల్ భట్‌కు మరణశిక్ష విధించిన జస్టిస్ నీలకంఠ గంజూను 1989, నవంబర్ 4న హత్య చేశారు. వీటితో పాటు1990లో జరిగిన నర్సు సరళా భట్, రచయిత సర్వానంద్ కౌల్ ప్రేమి, అతని కుమారుడు వీరేందర్ కౌల్‌ల హత్య కేసులపై కూడా ఎస్ఐఏ దర్యాప్తు చేపట్టింది. ఈ కేసులకు సంబంధించి బతికి ఉన్న అనుమానితులు, ఉగ్రవాదులకు సహాయం చేసినవారిని గుర్తించడంలో సహాయపడే ఆధారాలను సేకరిస్తుంది.

## మణిపూర్‌లో కాల్పులు.. పారామిలిటరీ జవాన్‌కు గాయం, పలు ఇళ్లకు నిప్పు

**ఇంఫాల్:** మణిపూర్‌లో ఉద్రిక్తతలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. దుండగులు పలు ఇళ్లకు నిప్పుపెట్టారు. భద్రతా సిబ్బంది అక్కడకు చేరుకోగా కాల్పులు జరిగాయి. ఈ సంఘటనలో ఒక జవాన్ కాలుకు గాయమైంది. కాంగ్‌పోక్పి జిల్లాలోని సేనాపతి, పరిసర ప్రాంతాల్లో ఈ సంఘటనలు జరిగాయి. సోమవారం తెల్లవారుజామున 2.40 గంటల సమయంలో నాగా తెగలకు చెందినవారి ఇళ్లను దుండగులు లక్ష్యంగా చేసుకున్నారు. తఫౌ కుకి, ఫూబా గ్రామాల్లో నాగా నివాసితుల ఇళ్లకు నిప్పు పెట్టారు. లై గ్రామానికి చెందిన నాగా నివాసి ఇంటిని కూల్చివేశారు. 9ఎంఆర్, మారెయిమెయి పరిసరాల్లో కూడా నాగా తెగలకు చెందిన ఇళ్లపై దాడులు జరిగాయి.కాగా, ఈ సమాచారం తెలుసుకున్న ఫైర్ సిబ్బందితో పాటు పారామిలిటరీ దళాలు ఆయా ప్రాంతాలకు చేరుకున్నాయి. అయితే లియాంగ్‌మై తఫౌ వద్ద ఊహించని విధంగా కాల్పులు జరిగాయి. 36 సీఆర్‌పీఎఫ్‌కు చెందిన జవాన్ కాలికి బుల్లెట్ గాయమైంది. సేనాపతిలోని జిల్లా ఆసుపత్రికి



తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇరువైపుల నుంచి కాల్పులు జరిగినట్లు కనిపించిందని, అయితే బుల్లెట్ ఏ దిశ నుంచి వచ్చిందో తాను గుర్తించలేకపోయానని గాయపడిన ఆ జవాన్ తెలిపారు.మరోవైపు తమ ఇళ్లను లక్ష్యంగా చేసుకోవడంపై నాగా తెగల ప్రజలు ఆగ్రహం చెందారు. ఇంఫాల్ -- దిమాపూర్ హైవేను దిగ్బంధించారు. దీంతో మణిపూర్, నాగాలాండ్ మధ్య ఉన్న నేషనల్ హైవే 2 మార్గంలో రాకపోకలకు అంతరాయం కలిగింది.

## మోదీ పత్రికా స్వేచ్ఛను చూసి ఎందుకంత భయపడుతున్నారు

భారత ప్రధాని మోదీపై అమెరికా రాయబారి సెర్గియో గోర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతున్నాయి. ఫ్రాన్స్‌లో జరిగిన +7 శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భేటీ తర్వాత, మీడియాను ప్రశ్నలు అడగనివ్వకూడదని భారత్ కోరిందన్న వ్యాఖ్యల నేపథ్యంలో ప్రధానిపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది.అమెరికా రాయబారి గోర్ వ్యాఖ్యలపై స్పందించిన కాంగ్రెస్, ప్రధాని మోదీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. జర్నలిస్టుల ప్రశ్నలను ఎదుర్కోవడానికి ప్రధాని మోదీ వెనుకాడుతున్నారని విమర్శించింది. దేశంలో, విదేశాల్లోనూ మోదీ పత్రికా స్వేచ్ఛను చూసి ఎందుకంత భయపడుతున్నారని కాంగ్రెస్ ప్రచార విభాగం అధినేత, ఎంపీ పవన్ ఖేడా ప్రశ్నించారు. దిల్లీలో ఆదివారం జరిగిన ఒక కార్యక్రమంలో గోర్ వ్యాఖ్యల వీడియోను ఆయన ఎక్స్?లో షేరు చేశారు. ఈ క్రమంలోనే మోదీని రాజీపడిన ప్రధానిగా అభివర్ణించారు."నరేంద్ర మోదీ చెప్పిన విషయాన్ని ట్రంప్ మర్చిపోలేదు.



ఆయన కేవలం వినలేదు అంతే. రాజీపడిన ప్రధానిని ఎవరూ సీరియస్‌గా తీసుకోరు. నరేంద్ర మోదీ హయాంలో భారత్ పరిస్థితి ఎంతలా దిగజారిందో చూడటం బాధాకరం. ఒకప్పుడు శక్తిమంతమైన దేశంగా ఉన్న భారత్‌ను, నేడు తేలికగా తీసుకుంటున్నారు. దేశంలో, విదేశాల్లోనూ మోదీ పత్రికా స్వేచ్ఛను చూసి ఎందుకంత భయపడుతున్నారు" అని గోర్ ప్రశ్నించారు.జూన్ 17న ఫ్రాన్స్‌లో ప్రధాని మోదీ, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భేటీ సందర్భంగా వారిని మీడియా ప్రతినిధులు ప్రశ్నలు అడగడానికి అనుమతించవద్దని భారత విదేశాంగ శాఖ అమెరికాను కోరిందని గోర్ ఆదివారం తెలిపారు. భేటీ తర్వాత ఇరు దేశాధినేతలు మీడియాతో మాట్లాడవచ్చని, కానీ ఎటువంటి ప్రశ్నలకూ సమాధానం ఇవ్వకూడదని భారత విదేశాంగ శాఖ అమెరికా అధికారులకు తెలిపిందని గోర్ చెప్పారు. అయితే, ట్రంప్ ఆ అభ్యర్థనను మర్చిపోయి, మోదీతో భేటీ తర్వాత దాదాపు 45 నిమిషాల పాటు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. ప్రెస్ కాన్ఫరెన్స్‌లో జర్నలిస్టుల ప్రశ్నలను ప్రధాని మోదీ దాటవేసేందుకు ప్రయత్నిస్తున్నారంటూ కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పించడం ఇదే మొదటిసారి కాదు. ఈ ఏడాది మే నెలలో లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సైతం నార్వేలో జరిగిన ఒక మీడియా సమావేశంలో ఇలాంటి విమర్శలే చేశారు. ప్రధాని మోదీ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వకుండా తప్పించుకున్నారని ఆరోపించారు. తాజాగా అమెరికా రాయబారి అధికారికంగా చేసిన వ్యాఖ్యలతో ప్రధానిపై కాంగ్రెస్ విరుచుకుపడింది. జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని గోర్ వ్యాఖ్యలుఇదిలా ఉండగా, ఇటీవలె ఇండియా అధికారిక వైఖరిని బలపరుస్తూ జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ వ్యాఖ్యానించారు. అమెరికా పౌరులు కశ్మీర్‌కు వెళ్లకుండా గతంలో ఇచ్చిన ట్రావెల్ అడ్వైజరీలను పునఃసమీక్షించే యోచనలో ఉన్నట్లు వెల్లడించారు. గతంతో పోలిస్తే జమ్మూకశ్మీర్‌లో భద్రతా పరిస్థితులను మెరుగుపడ్డాయని, ఇదొక అందమైన ప్రదేశం అంటూ కితాబిచ్చారు. శ్రీనగర్‌లో సీఎం ఒమర్ అబ్దుల్లాతో భేటీ అయిన గోర్, కశ్మీర్‌లో పర్యాటక అవకాశాలు, భద్రతపై కీలక చర్చలు జరిపారు. కశ్మీర్‌ను మరింత సురక్షితమైన ప్రాంతంగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం, స్థానిక ప్రభుత్వం ఎంతో కృషి చేశాయని సెర్గియో గోర్ ప్రశంసించారు. ట్రంప్ ప్రత్యేక రాయబారిగా కశ్మీర్‌లో పర్యటించిన గోర్‌తో భేటీపై ఒమర్ అబ్దుల్లా సాను కూలంగా స్పందించారు. వాషింగ్టన్, న్యూఢిల్లీ, శ్రీనగర్ మధ్య ద్వైపాక్షిక చర్చలు మరింత లోతుగా కొనసాగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# యోధ్య విరాళాల చోరీపై రిపోర్టింగ్ చేసిన జర్నలిస్టు అభిషేక్‌పై ఎస్సీ-ఎస్టీ కేసు..

**న్యూఢిల్లీ:** అయోధ్య రామాలయంలోని విరాళాలు చోరీ అయినట్లు జర్నలిస్టు అభిషేక్ ఉపాధ్యాయ సంచలనాత్మక రిపోర్టింగ్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఆ జర్నలిస్టుపై ఇప్పుడు రోడ్ రేజ్ కేసు నమోదు అయ్యింది. దీంతో అభిషేక్ సుప్రీంకోర్టు)ను ఆశ్రయించారు. అభిషేక్‌పై నమోదు అయిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని ఆయన తరపున కౌన్సిల్ సుప్రీం కోర్టును కోరారు. అయితే ఆ కేసును మంగళవారం విచారించనున్నట్లు అత్యున్నత న్యాయస్థానం పేర్కొన్నది. అయోధ్య రామ మందిరం విరాళాల చోరీ కేసును బహిర్గతం చేయడం వల్లే తనపై ఘజియాబాద్ పోలీసులు రోడ్ రేజ్ కేసు పెట్టినట్లు అభిషేక్ తన పిటీషన్‌లో ఆరోపించారు. ఎస్-ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద తనపై కేసు కూడా బుక్ చేశారన్నారు. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జోయ్‌మాల్యా బాగ్చీ, వీ మోహనతో కూడిన ధర్మాసనం ఈ కేసును రేపు విచారించనున్నది.జర్నలిస్టు అభిషేక్‌పై అనేక



ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యాయని, కఠినమైన ఎస్సీ-ఎస్టీ చట్టం కింద కూడా ఓ కేసు దాఖలైందని, 20వ తేదీన పోలీసులు తన ఇంటిని రెయిడ్ చేశారని, నిన్న కూడా 5 గంటలకు పోలీసులు వచ్చారని, రిట్ పిటీషన్ దాఖలు చేస్తున్నానని, ఇవాళ లేదా రేపైనా విచారణ చేపట్టాలని జర్నలిస్టు తరపున న్యాయవాది సుప్రీంను కోరారు. అయితే ఆ పరిశీలిన పరిగణలోకి తీసుకున్న సీజేఐ.. ఈ కేసును మంగళవారం విచారించనున్నట్లు చెప్పారు. రామమందిరంలో జరిగిన అవినీతితో పాటు జర్నలిస్టు అభిషేక్ ఉపాధ్యాయ అనేక ఇన్వెస్టిగేటివ్ అంశాల్లో రిపోర్టింగ్ చేశాడు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు సన్నిహితం గా ఉండే ఓ ఐఏఎస్ గురించి కూడా అతను సంచలనాత్మక కథనాన్ని అందించాడు. బదోయి వద్ద 2023లో 20 కోట్ల వ్యవసాయ భూమి కొన్ని కేసులో జర్నలిస్టు అభిషేక్ ఓ వివాదాస్పద రిపోర్టు ఇచ్చినట్లు తెలిసింది. జర్నలిస్టు అభిషేక్ తన వాహనంతో వెనుక నుంచి ఢీకొట్టినట్లు ఆగస్టు 18వ తేదీన ఓ టూవీలర్ రైడర్ ఫిర్యాదు చేశాడు. ఆ తర్వాత తనను బెదిరించి, దూషించాడు అని కూడా ఆ ఫిర్యాదులో బాధితుడు పేర్కొన్నాడు. భారతీయ న్యాయ సంహితతో పాటు ఎస్సీ-ఎస్టీ చట్టం కింద అభిషేక్‌పై కేసు బుక్ చేశారు. అయితే ఆ ఆరోపణలు అన్నీ నిరాధారమైనవని ఉపాధ్యాయ తెలిపారు. తన కుమార్తెను స్కూల్ నుంచి తీసుకువస్తున్న సమయంలో.. ఓ వ్యక్తి తన కారుకు అడ్డం వచ్చి గొడవ సృష్టించినట్లు జర్నలిస్టు తెలిపాడు. తనతో పాటు కూతురు ఉండడం వల్ల ఎటువంటి గొడవ పడలేదన్నారు. అయితే తనమీద కక్షతోనే రాష్ట్ర ప్రభుత్వం రోడ్ రేజ్ కేసు బుక్ చేసిందని ఉపాధ్యాయ ఆరోపించాడు. ఘటన చోటుచేసుకున్న ప్రదేశానికి వెళ్లి షాపుల్లో ఉన్న సీసీటీవీలను పరిశీలించాలని తోటి జర్నలిస్టులను కోరినట్లు ఉపాధ్యాయ తెలిపాడు. కానీ పోలీసుల దాని కన్నా ముందే ఆ వీడియోలను డిలీట్ చేయించినట్లు ఉపాధ్యాయ ఆరోపించారు.

## పాఠశాలల్లో ప్రాథమిక సౌకర్యాలు లేకుండా.. దేశాభివృద్ధి ఎలా సాధ్యం

**న్యూఢిల్లీ,** ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి దారుణంగా ఉందని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కన్వీనర్ అభిజీత్ దీప్కే ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రాథమిక సౌకర్యాలు లేవన్నారు. ఈ నేపథ్యంలో దేశాభివృద్ధి ఎలా సాధ్యమవుతుంది? అని ఆయన సందేహం వ్యక్తం చేశారు. ప్రజా విద్యను ప్రాధాన్యతగా తీసుకొని పాఠశాలలను మెరుగుపరచాల్సిన అవసరం



ఉందని అభిప్రాయపడ్డారు. ఈ మేరకు సోమవారం కేంద్ర విద్యా శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి సీజేపీ కన్వీనర్ అభిజీత్ దీప్కే లేఖ రాశారు. ఈ సమస్యను పరిష్కరించే ముందు ప్రస్తుతం ఉన్న పరిస్థితులపై సమాచారం అందుబాటులో ఉంచాలని కేంద్రాన్ని ఆయన కోరారు. అందుకు సంబంధించిన వివరాలను విద్యశాఖ బహిరంగ పర్చాలని విజ్ఞప్తి చేశారు. గత ఐదేళ్లలో ఎన్ని ప్రభుత్వ పాఠశాలలు పునరుద్ధరించబడ్డాయని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం ఎన్నింటికి మరమ్మతులు లేదా పూర్తి పునర్నిర్మాణం అవసరం ఉందో వివరించాలని ఆ లేఖలో స్పష్టం చేశారు. అలాగే ప్రస్తుతం ఎన్ని ఉపాధ్యాయ పోస్టులు మంజూరు చేశారు. వాటిలో ఎన్ని భర్తీ అయ్యాయి? ఇంకా ఎన్ని ఖాళీగా ఉన్నాయో వెల్లడించాలని కోరారు. గత ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలలకు ఎన్ని నిధులు కేటాయించారు? అందులో ఎంత ఖర్చు చేశారు? కూడా తెలపాలని అన్నారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించేందుకు ఇంకా ఎన్ని అదనపు ప్రభుత్వ పాఠశాలలు అవసరం? అవుతాయో కూడా చెప్పాలని కేంద్ర విద్యా శాఖ మంత్రిని కోరారు. బోధనతో పాటు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు ఇంకా ఇతర ఏఏ విధులు, బాధ్యతలు అప్పగించారో కూడా చెప్పాలని కేంద్రాన్ని అభిజీత్ దీప్కే పేర్కొన్నారు.

## ఒక్క చుక్క చమురునూ రానివ్వం.. అమెరికాకు ఇరాన్ వార్నింగ్

**అమెరికా** :తమపై ఆర్థిక యుద్ధాన్ని కొనసాగిస్తే ఒక్క చుక్క చమురును కూడా సరఫరా కానివ్వమని ఇరాన్ హెచ్చరించింది. హోర్ముజ్ జలసంధి విషయంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ ఇరాన్ అత్యున్నత జాతీయ భద్రతా మండలి కార్యదర్శి మొహ్సెన్ రెజాయీ ఈ హెచ్చరిక చేశారు. ఇరాన్‌పై అమెరికా కొత్త ఆర్థిక ఆంక్షలు విధించేందుకు సిద్ధమవుతున్న నేపథ్యంలో రెజాయీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు .అమెరికా ఆర్థిక యుద్ధం




కొనసాగితే హోర్ముజ్ జలసంధి ద్వారా మాత్రమే కాకుండా పర్షియన్ గల్ఫ్ నుంచి కూడా ఒక్క చుక్క చమురునూ ఎగుమతి చేయనీయమని రెజాయీ హెచ్చరించారు. అమెరికా ఆర్థిక చర్యలకు మద్దతు ఇచ్చే లేదా వాటిలో భాగస్వాములయ్యే దేశాలను కూడా ఇరాన్ శత్రువులుగా పరిగణిస్తుందని రెజాయీ హెచ్చరించారు. అలాంటి దేశాలపై ప్రతీకార చర్యలు తీసుకునే అవకాశం ఉందని స్పష్టం చేశారు .మరోవైపు ఇరాన్‌పై అమెరికా భారీ ఆర్థిక ఆంక్షలకు సిద్ధమవుతోంది. అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ఈ చర్యలను 'ఎకనామిక్ డీ-డే'గా అభివర్ణించారు. ఇరాన్‌తో వాణిజ్యం కొనసాగించే దేశాలు, సంస్థలపై కూడా కొత్త ఆంక్షలు విధించే అవకాశం ఉందన్నారు. ఇరాన్ ఆర్థిక వ్యవస్థపై గరిష్ఠ ఒత్తిడి తీసుకురావడమే తమ ఉద్దేశమని వాషింగ్టన్ చెబుతోంది.

# పుదుచ్చేరికి ప్రత్యేక రాష్ట్ర హోదా కావాల్సిందే

: పుదుచ్చేరికి ప్రత్యేక రాష్ట్ర హోదా ఇవ్వాలనే డిమాండ్‌కు ముఖ్యమంత్రి ఎన్. రంగస్వామి గట్టి మద్దతునిచ్చారు. ఇందు కోసం సీఎం పదవికి రాజీనామా చేయడానికి కూడా సిద్ధమని శుక్రవారం అసెంబ్లీలో ప్రకటించారు. అధికారాలు లేకుండా పుదుచ్చేరి ఇలాగే కొనసాగలేదని తాను కేంద్ర ప్రభుత్వానికి గుర్తు చేసినట్లు తెలిపా రు.పుదుచ్చేరికి ప్రత్యేక రాష్ట్ర హోదా కోసం అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా ప్రతిపక్ష డీఎంకే నేత ఎ.ఎం.హెజ్ నజీమ్ మాట్లాడారు. రాష్ట్ర హోదా ఇవ్వకుండా కేంద్రం చేస్తున్న జాపానికి నిరసనగా అందరూ కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు. అధికార పక్షాని(ఏఐఎన్ఆర్‌సీ)కి చెందిన ఎమ్మెల్యే ఎ.జాన్ కుమార్ మాట్లాడుతూ, పుదుచ్చేరికి ప్రత్యేక హోదా కల్పించాలని కోరారు. అయితే విపక్ష నేత నజీమ్ చేసిన వ్యాఖ్యలపై పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్. రంగస్వామి తనదైన శైలిలో స్పందించారు. "రాష్ట్ర హోదా డిమాండ్?ను



బలంగా వినిపించడానికి నేను రాజీనామా చేయడానికి కూడా సిద్ధం. మనమంతా దిల్లీకి వెళ్లి కేంద్రం ముందు మన విన్నపాన్ని ఉంచుదాం" అని అన్నారు."పుదుచ్చే రి కేంద్ర పాలిత ప్రాంతంగా ఉండడం వల్ల ప్రభుత్వానికి, అసెంబ్లీకి ఎలాంటి అధికారాలు లేకుండా పోయాయి. దీని వల్ల కలుగుతున్న ఇబ్బందులు నాకు తెలుసు. నేను చాలా సార్లు ఈ విషయాన్ని కేంద్రానికి విన్నవించాను. ముఖ్యంగా ఇటీవల పుదుచ్చేరికి వచ్చిన ప్రధాని మోదీకి కూడా ఈ విషయాన్ని చెప్పాను. అధికారాలు లేకుండా ఉండడం ఆందోళనకరంగా ఉందని స్పష్టంగా చెప్పాను. పుదుచ్చేరి వేగంగా అభివృద్ధి చెందాలన్నా, పథకాలు అమలు కావాలన్నా రాష్ట్ర హోదా కచ్చితంగా అవసరం."– ఎన్. రంగస్వామి, పుదుచ్చేరి ముఖ్యమంత్రికేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిందే!ముఖ్యమంత్రి రంగస్వామి చేసిన ఈ ప్రకటన తర్వాత, అధికార, ప్రతిపక్షాలకు చెందిన దాదాపు అందరు సభ్యులు రాష్ట్ర హోదా కోసం తమ పదవులకు రాజీనామా చేయడానికి సిద్ధమని ప్రకటించారు. ఇదే అంశంపై ప్రొటెం స్పీకర్? ఎ.అన్బళగన్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. "రాష్ట్ర హోదా కోసం గతంలో అసెంబ్లీ చాలా సార్లు తీర్మానాలు చేసింది. వాస్తవానికి పుదుచ్చేరికి ప్రత్యేక హోదా రావడం సాధ్యం కాదు. ఎందుకంటే దానికి కావాల్సిన షరతులను ఈ కేంద్ర పాలిత ప్రాంతం నెరవేర్చలేదు. అందుకే మనం రాష్ట్ర హోదా కోసం కచ్చితంగా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి' అని అన్నారు.

# దూసుకుపోతున్న ఇరుముడి

## గ్రామీణ ప్రాంతాల్లో భారీగా టిక్కెట్ల అమ్మకం




మాస్ మహారాజా రవితేజ నటించిన యాక్షన్ ఎంటర్‌టైనర్ 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతూ మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకుంది. విడుదలైనప్పటి నుంచి వరుసగా రికార్డులు సృష్టిస్తున్న ఈ చిత్రం తాజాగా ఆన్‌లైన్ టికెట్ విక్రయాల్లో సరికొత్త మైలురాయిని చేరుకుంది. ప్రముఖ టికెటింగ్ ఎ÷-లాట్‌ఫార్మ్‌లైన బుక్‌మైషో, డిస్ట్రిక్ట్ యాప్స్ ద్వారానే 'ఇరుముడి'కి 55 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడయ్యాయి. ఒక ప్రాంతీయ చిత్రానికి ఈ స్థాయిలో టికెట్ సేల్స్ నమోదు కావడం ట్రేడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. రవితేజ మాస్ అప్పీల్, ఎమోషనల్ డ్రామా, యాక్షన్ ఎపిసోడ్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటుండటంతో థియేటర్లలో ప్రేక్షకుల రద్దీ కొనసాగుతోంది. ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి మాస్ ప్రేక్షకుల వరకు అన్ని వర్గాల నుంచి మంచి ఆదరణ లభిస్తుండటంతో సినిమా కలెక్షన్ల పరంగా కూడా దూసుకుపోతోంది. బాక్సాఫీస్ వద్ద ఇప్పటికే బ్లాక్‌బస్టర్‌గా నిలిచిన 'ఇరుముడి' ఇప్పుడు టికెట్ విక్రయాల్లోనూ తన సత్తా చాటుతూ కొత్త రికార్డులను లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం చిత్రానికి ఉన్న జోరు చూస్తుంటే రాబోయే రోజుల్లో మరిన్ని మైలురాళ్లు అందుకోవడం ఖాయమనే అభిప్రాయం ట్రేడ్ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

## నేడు కింగ్ 100 టైటిల్ గ్లింప్స్ విడుదలకు సిద్ధం



టాలీవుడ్ కింగ్ అక్కినేని నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ఆయన కెరీర్‌లో వందో మైలురాయిగా నిలుస్తున్న ప్రతిష్టాత్మక 'కింగ్ 100' సినిమాకు సంబంధించిన అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. యువ దర్శకుడు రా. కార్తీక్ దర్శకత్వంలో అన్నపూర్ణ స్టూడియోస్ బ్యానర్‌పై ఈ చిత్రం అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతోంది. ఇక ఈ ప్రాజెక్ట్‌కు రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. నాగార్జున పుట్టినరోజు కానుకగా ఆగస్టు 29 ఉదయం 9 గంటలకు 'కింగ్ 100' సినిమాకు సంబంధించిన టైటిల్ గ్లింప్స్ విడుదల చేయనున్నట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. ఫాస్టెన్ యువర్ సీట్‌బెల్ట్స్ రేపటి నుంచి కింగ్ ఆధిపత్యం మొదలవ్వబోతోంది అంటూ చిత్ర యూనిట్ సోషల్ మీడియాలో పంచుకున్న ఈ అనౌన్స్‌మెంట్ ప్రస్తుతం అక్కినేని అభిమానుల్లో భారీ అంచనాలను పెంచుతూ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది.

## మిత్రుడు నారాయణరావు పార్థివదేహానికి నివాళి అర్పించిన చిరంజీవి..



రచయిత, నటుడు, తన మిత్రుడు జీవీ నారాయణరావు భౌతికకాయానికి మెగాస్టార్ చిరంజీవి నివాళులర్పించారు. ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి అంజలి ఘటించిన చిరంజీవి... అనంతరం నారాయణరావు కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలిపారు. తన ఆప్తమిత్రుడితో ఉన్న దశాబ్దాల సుదీర్ఘ అనుబంధాన్ని, చివరి జ్ఞాపకాలను ఈ సందర్భంగా గుర్తుచేసుకుంటూ తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. 1977 నుంచి తమ ఇద్దరి మధ్య పరిచయం ఉందని, ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ పొందుతున్న సమయంలో నారాయణరావు తమకు సీనియర్ విద్యార్థిగా ఉండే వారని చిరంజీవి తెలిపారు. అప్పట్లోనే ఆయన తన నటనా అనుభవాలను తమతో పంచుకుంటూ ఎంతో చొరవగా ఉండేవారని చెప్పారు. ఆ తర్వాత ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి ఎవరి సినిమాల్లో వారు బిజీ అయిపోయామని తెలిపారు. తన కొన్ని చిత్రాల్లోనూ నారాయణరావు కీలక పాత్రలు పోషించారని గుర్తుచేశారు. ఆ తర్వాత వ్యక్తిగత, వృత్తిపరమైన బాధ్యతల వల్ల ఇద్దరి మధ్య కొంత గ్యాప్ వచ్చినట్లు పేర్కొన్నారు.

నారాయణరావుతో తనకు జరిగిన చివరి కలయిక గురించి చెబుతూ చిరంజీవి మరింత భావోద్వేగానికి గురయ్యారు. కేవలం పది రోజుల క్రితమే తాము నటించిన 'మంచుపల్లకి' చిత్రాన్ని మళ్లీ చూశానని తెలిపారు. ఆ సినిమా స్ఫూర్తితోనే ఐదుగురు కొత్తవారితో ఒక కొత్త కథను రాసుకున్నానని నారాయణరావు తనతో చెప్పారని వెల్లడించారు.



# 'మహిళలను ఇలా చూపిస్తారా'..

## 'టాక్సిక్'పై అన్నామలై ఫైర్

యశ్ నటించిన 'టాక్సిక్' సినిమాలో మహిళలను అతిగా లైంగికంగా చూపించారని బీజేపీ మాజీ నేత కె. అన్నామలై తీవ్రంగా విమర్శించారు. ఇలాంటి చిత్రాలకు 'సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్' (సీబీఎఫ్‌సీ) ఎలా అనుమతి ఇచ్చిందని ప్రశ్నించారు. సినిమాల్లో చూపించే సన్నివేశాల విషయంలో సెన్సార్ నిబంధనలను మరింత కఠినతరం చేయాలని అన్నారు. మహిళలను ఒకే కోణంలో చూపించే సినిమాలు పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతాయని అన్నామలై ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల భద్రతపై సమాజంలో అవగాహన కల్పిస్తున్న సమయంలో ఇలాంటి చిత్రాలకు అనుమతి ఇవ్వడం సరికాదన్నారు. మహిళలకు సంబంధించిన అంశాలపై జరుగుతున్న కృషిని ఇలాంటి సినిమాల చిత్రీకరణ దెబ్బతీస్తుందని వ్యాఖ్యానించారు. 'టాక్సిక్' విడుదలైన తొలి రోజే రూ.104 కోట్ల వసూళ్లు సాధించిందని అన్నామలై పేర్కొన్నారు. పెద్ద హీరోలు నటించిన సినిమాల విషయంలోనూ సెన్సార్ బోర్డు గట్టి నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. కాగా, సినిమాపై వస్తున్న విమర్శలను హీరో యశ్ తిప్పికొట్టారు. దర్శకురాలు గీతూ మోహన్‌దాస్‌ను సమర్థించారు. ట్రైలర్ చూసి సినిమాపై అభిప్రాయానికి రావద్దని కోరారు. సినిమాలో మహిళలకు బలమైన గొంతు ఉందని చెప్పారు. అమ్మాయిలు థియేటర్లకు వెళ్లి సినిమా చూడాలని పిలుపునిచ్చారు. 'టాక్సిక్' గ్యాంగ్‌స్టర్ నేపథ్యంలో తెరకెక్కింది. యశ్ ద్విపాత్రాభినయం చేసిన ఈ చిత్రంలో నయనతార, తారా సుతారియా, కియారా అద్వానీ, హ్యూమా ఖురేషీ, రుక్మిణి వసంత్ కీలక పాత్రల్లో నటించారు



## శర్వానంద్ 'భోగి'లో ఐదుగురు అక్కాచెల్లెళ్లు..

### రాఖీ రోజున సర్‌ప్రైజ్ ఇచ్చిన డైరెక్టర్!

శర్వానంద్ హీరోగా దర్శకుడు సంపత్ నంది తెరకెక్కిస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోగి'పై ఆసక్తి మరింత పెరుగుతోంది. రాఖీ పండుగ సందర్భంగా సినిమాలో శర్వానంద్ పోషిస్తున్న గంగ పాత్రకు ఐదుగురు అక్కాచెల్లెళ్లు ఉన్నారని దర్శకుడు వెల్లడించారు. ఐదుగురు సోదరీమణులతో గంగ ఉన్న పోస్టర్‌ను సోషల్ మీడియాలో షేర్ చేసిన సంపత్ నంది.. వారిని 'భోగి'కి ఆత్మలాంటి పాత్రలుగా అభివర్ణించారు. "ఫైవ్ సిస్టర్స్.. వన్ వరల్డ్.. వన్ హార్ట్‌బీట్" అంటూ రాఖీ శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవలే సినిమాకు మరో కొత్త పాటను రికార్డ్ చేసినట్లు సంపత్ నంది వెల్లడించారు. ఆస్కార్ అవార్డు విజేత చంద్రబోస్ సాహిత్యం, భీమ్స్ సిసిరోలియో సంగీతంతో రూపొందిన ఈ పాటను 'టైమ్‌లెస్ జెమ్'గా దర్శకుడు పేర్కొన్నారు. 'భోగి' కోసం ఇప్పటికే భారీ యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. జులైలో 22 రోజుల పాటు వరుసగా క్లైమాక్స్ షూటింగ్ నిర్వహించారు. భారీ సెట్‌లో చిత్రీకరించిన ఈ సన్నివేశంలో 800 మందికి పైగా జూనియర్ ఆర్టిస్టులు పాల్గొన్నట్లు చిత్రబృందం తెలిపింది. యాక్షన్ కొరియోగ్రఫీని దిలీప్ సుబ్బరాయన్ రూపొందించారు. గంగ పాత్ర కోసం శర్వానంద్ రోజూ రెండున్నర గంటలకు పైగా మేకప్ వేసుకోవడంతో పాటు, షూటింగ్ పూర్తయ్యాక దాదాపు గంట సమయం మేకప్ తొలగించుకోవడానికి పట్టేదని సమాచారం. ఈ సినిమాలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయాతి కథానాయికలుగా నటిస్తున్నారు. అనుపమ.. కందుల సులోచన రాణి పాత్రలో, డింపుల్.. మందారం పాత్రలో కనిపించనున్నారు.




## అమ్మానాన్నల కష్టం చూశా.. అందుకే సినిమాల్లోకి : అనంతిక

'మ్యాడ్' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమై, '8 వసంతాలు' సినిమాతో యువతకు మరింత చేరువైన నటి అనంతిక సనిల్‌కుమార్. ప్రస్తుతం ఆమె నటించిన 'రోమాంచకం' చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. సెప్టెంబర్ 3న విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా అనంతిక తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తన కుటుంబ నేపథ్యం, కెరీర్‌లో ఎదుర్కొన్న సవాళ్ల గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

చిన్నప్పటి నుంచి తనకు కళలంటే ఎంతో ఇష్టమని, ఆరో తరగతి నుంచే నృత్య ప్రదర్శనల్లో పాల్గొనేదాన్నని అనంతిక తెలిపారు. "ఒక ప్రదర్శన ఇవ్వాలంటే ఎంతో ఖర్చయ్యేది. మా కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, అమ్మానాన్నలు నన్ను ఎప్పుడూ నిరుత్సాహపరచలేదు. అప్పులు చేసి మరీ నన్ను ఈవెంట్లకు పంపించేవారు. ఆ కష్టాలను నేను ప్రత్యక్షంగా చూశాను, ఆ బాధేంటో నాకు తెలుసు. వారిని గొప్పగా చూసుకోవాలనే లక్ష్యంతోనే చిత్ర పరిశ్రమలోకి వచ్చాను" అని ఆమె వివరించారు.

కెరీర్ ప్రారంభంలో తన రూపం కారణంగా కొన్ని భారీ ప్రాజెక్టులను వదులుకోవాల్సి వచ్చిందని అనంతిక పేర్కొన్నారు. "ఫొటోలు చూసి చిన్నపిల్లలా కనిపిస్తున్నావంటూ తిరస్కరించేవారు. నా లుక్స్ వల్లే నాని గారి 'ది ప్యారడైజ్' సినిమాలో అవకాశం కోల్పోయాను. అవకాశాలు చేజారినప్పుడు బాధ కలిగినా, ఏది జరిగినా సానుకూలంగా ముందుకు సాగడమే నా నైజం. 'రోమాంచకం' తప్పకుండా విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది. మనకు రాసిపెట్టింది ఖచ్చితంగా దక్కుతుంది" అని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

## 18న వస్తోన్న అనుమాన పక్షి




డిజె టిల్లు'తో సెన్సేషనల్ డెబ్యూను అందుకున్న దర్శకుడు విమల్ కృష్ణ రెండో సినిమా 'అనుమాన పక్షి'. రాగ్ మయూర్ హీరోగా ఈ సినిమాను రాజీవ్ చిలక, రాజేశ్ జగ్తియాని, హీరాచంద్ దండ్ నిర్మించారు. తొలి చిత్రం తరహాలోనే ఈ సినిమానూ యునిక్ కామెడీ ఎంటర్ టైనర్ గా విమల్ కృష్ణ తెరకెక్కించారు. తమ 'అనుమాన పక్షి' చిత్రం సెప్టెంబర్ 18న థియేటర్లలోకి రానుందని చిత్ర నిర్మాతలు అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా విడుదల తేదీని తెలియజేస్తూ ఓ ఆసక్తికరమైన పోస్టర్‌ను విడుదల చేశారు. సినిమా విభిన్నమైన టోన్‌తో పాటు హీరో విచిత్రమైన ఆలోచనా విధానాన్ని ఈ పోస్టర్ ప్రజెంట్ చేస్తోంది. రాగ్ మయూర్ సంప్రదాయ దుస్తుల్లో చేతిలో రైఫిల్ పట్టుకుని కనిపిస్తున్నారు. ఆయన పక్కనే ఉన్న బ్లాక్‌బోర్డుపై 'డౌట్స్ అండర్ ఇన్వెస్టిగేషన్' అనే టైటిల్‌తో జీవితం, విధి, కర్మ, దేవుడి ఎ÷-లానింగ్స్ కు సంబంధించిన ఆసక్తికరమైన ప్రశ్నలను పొందుపరిచారు. 'ఒన్ బోయ్. బిలియన్ థాట్స్, జీరో చిల్' అనే ట్యాగ్‌లైన్ ఆయన పాత్రలోని ఆలోచనా విధానాన్ని మరింత ఆసక్తికరంగా తెలియజేస్తోంది.

--------

## రేస్-4 కు అమీర్ గ్రీన్ సిగ్నల్



బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్ ఖాన్ చాలా రోజుల తర్వాత కొత్త ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ప్రముఖ యాక్షన్ ఫ్రాంచైజీ 'రేస్' నాలుగో భాగంలో ఆయన నటించనున్నట్లు బాలీవుడ్ వర్గాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. 'రేస్ 4' స్క్రిప్ట్ ఆమిర్ ఖాన్‌కు బాగా నచ్చడంతో ఆయన ఈ ప్రాజెక్ట్‌ను చేయడానికి నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, ఈ చిత్రానికి దర్శకత్వం వహించే బాధ్యతలను ప్రముఖ దర్శకుడు విజయ్ కృష్ణ ఆచార్యకు అప్పగించినట్లు సమాచారం. గతంలో ఆమిర్ ఖాన్, విజయ్ కృష్ణ ఆచర్య కాంబినేషన్‌లో వచ్చిన 'ధూమ్ 3' సినిమా భారీ విజయం సాధించిన విషయం తెలిసిందే. దీంతో ఈ ప్రాజెక్ట్‌ను విజయ్‌కి ఇవ్వబోతున్నట్లు సమాచారం. కాగా.. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.

---------